సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 19 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 138/ పేజీలు : 8 / వెల : రూ.5/-




భారత్-పాక్ ఒప్పందంలో మీ ప్రమేయం లేదు



# ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం

- తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారు
- ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు
- ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు
- ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా..
- నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు
- నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు..రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు
- నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు
- కేసీఆర్ కోసం నన్ను తొక్కిపెట్టాలని చూశారు..ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల


2 లో

**విశాఖ:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చెల్లెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను

## గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ..
# మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

### ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోంది

- డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే..
- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంది
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యం
- నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం
- ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోంది
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం
- ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు
- ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను(జీఎస్ఈసీ) ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. "గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు

..2వ పేజీలో

## దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని....
# ఏర్పాటు చేస్తున్నాం..!!

### ఉపరాష్ట్రపతితో మంత్రి నారా లోకేష్ కీలక భేటి..



- మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలి
- ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారు..
- రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా,
- రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తాం
- విశాఖపట్నంలో ప్రధాని మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోంది
- ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నా..
- రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

2 లో

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలి సారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా


> భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు..

## మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై...
# సీఎం చంద్రబాబు సమీక్ష

### ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది

### పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలి

- హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశం
- మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలి
- 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు
- అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలి
- మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన
- పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉంది
- ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నాం
- ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచన
- రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు



**అమరావతి :** పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు. మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం

..2వ పేజీలో

> పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.




క్రొయేషియాలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం..

## ఇరు దేశాల మధ్య పలు కీలక
# ఒప్పందాలు!

**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటన చివరి దశలో భాగంగా బుధవారం(జూన్ 18) క్రొయేషియా చేరుకున్నారు. కెనడాలో జరిగిన G7 సమావేశంలో పాల్గొన్న తర్వాత ప్రధాని మోదీ క్రొయేషియా చేరుకున్నారు. అధికారిక పర్యటనలో క్రొయేషియా చేరుకున్న తొలి భారతీయ ప్రధాని మోదీ. ఆయన పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు.**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటన చివరి దశలో భాగంగా బుధవారం(జూన్ 18) క్రొయేషియా చేరుకున్నారు. కెనడాలో జరిగిన G7 సమావేశంలో పాల్గొన్న తర్వాత ప్రధాని మోదీ క్రొయేషియా చేరుకున్నారు. అధికారిక పర్యటనలో క్రొయేషియా చేరుకున్న తొలి భారతీయ ప్రధాని మోదీ. ఆయన పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. క్రొయేషియా రాజధాని జాగ్రెబ్‌లో అడుగు పెట్టిన ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. కెనడాలో జీ-7 సదస్సుకు హాజరైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రొయేషియా చేరుకున్నారు. క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలానోవిక్, ప్రధాని ఆండ్రేజ్ ప్లెంకోవిక్‌లతో మోదీ ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. విద్య, ఐటీ, స్టార్టప్‌లు, పునరుత్పాదక శక్తి,

..2వ పేజీలో

# ఉపరాష్ట్రపతితో మంత్రి నారా లోకేష్ కీలక భేటీ..



**(మొదటిపేజి తరువాయి)** విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

### మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై

## సీఎం చంద్రబాబు సమీక్ష

**(మొదటిపేజి తరువాయి)** నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు.

### గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ..

## మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

**(మొదటిపేజి తరువాయి)** చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోంది. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలి. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

### క్రొయేషియాలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం..

## ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు!

**(మొదటిపేజి తరువాయి)** సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి వంటి రంగాల్లో సహకార ఒప్పందాలపై చర్చలు జరిగాయి. అక్కడి విశ్వవిద్యాలయాల్లో హిందీ బోధనకు మద్దతు



లాంటి అంశాలపై కూడా చర్చించారు. భారతీయ వ్యాపారవేత్తలతో సమావేశమై వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై ప్రధాని మోదీ చర్చించారు. క్రొయేషియాతో భారతదేశం అనేక శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగిస్తోంది. జాగ్రెబ్ విశ్వవిద్యాలయంలోని ఇండాలజీ విభాగం గత 60 సంవత్సరాలుగా పనిచేస్తోంది. ఈ యూరోపియన్ దేశంలో యోగా, ఆయుర్వేదంపై కూడా విస్తృత ఆసక్తి ఉంది. గత మూడు సంవత్సరాలలో క్రొయేషియాలోని భారతీయ సమాజం వేగంగా మారిపోయింది. డిసెంబర్ 2024 నాటికి, క్రొయేషియాలో దాదాపు 17,000 మంది భారతీయులు ఉన్నారు. చాలా మంది భారతీయ కార్మికులు స్వల్ప నుండి మధ్యస్థ కాల ఒప్పందాలపై పని చేయడానికి ఇక్కడికి వస్తారు. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్న వారిలో కనీసం 90 శాతం మంది క్రొయేషియాలో నిర్ణీత కాలం పాటు నివసిస్తున్న జనాభాలో భాగం. ఇదిలావుంటే, ఈ పర్యటనకు ముందు ప్రధాని మోదీ జూన్ 15న సైప్రస్‌కు వెళ్లారు. అక్కడ 'ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ కారిడార్ ప్రాజెక్టులో భాగస్వామ్యంపై చర్చించారు. మారిటైం, రక్షణ, సైబర్ భద్రత రంగాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలు చేయడం జరిగింది. జూన్ 16న కెనడాలో జీ7 సమ్మిట్‌లో పాల్గొని, గ్లోబల్ సౌత్, వాణిజ్యం, పర్యావరణం, శాంతి అంశాలపై ప్రపంచ నేతలతో చర్చించారు. ఈ మూడు దేశాల పర్యటన ద్వారా భారతదేశం తన అంతర్జాతీయ సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాక, వ్యూహాత్మక భాగస్వామ్యాలను విస్తరించేందుకు అడుగులు వేసింది.

## ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం

**(మొదటిపేజి తరువాయి)** బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు." అని షర్మిల అన్నారు.

## ఆవు దూడ కోసం గొడవ..

### క్షణాల్లోనే అన్నను మట్టుబెట్టిన తమ్ముడు..

**క్షణికావేశాలు నిండు ప్రాణాలు బలికుంటున్నాయి. చిన్న చిన్న కారణాలు ఊపిరి తీసేస్తున్నాయి. కొందరు ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకుంటే.. మరి కొంతమంది హత్యలకు తెగబడుతున్నారు. తాజాగా అనకాపల్లి జిల్లాలో అన్నదమ్ముల మధ్య మొదలైన వివాదం ఒకరి హత్యకు దారి తీసింది.**



క్షణికావేశాలు నిండు ప్రాణాలు బలికుంటున్నాయి. చిన్న చిన్న కారణాలు ఊపిరి తీసేస్తున్నాయి. కొందరు ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకుంటే.. మరి కొంతమంది హత్యలకు తెగబడుతున్నారు. తాజాగా అనకాపల్లి జిల్లాలో అన్నదమ్ముల మధ్య మొదలైన వివాదం ఒకరి హత్యకు దారి తీసింది. నాటు తుపాకీతో అన్నను హత్య చేశాడు తమ్ముడు. ఆవు దూడ కోసం ఈ హత్య జరిగిందని తెలుసుకొని పోలీసులే అవాక్కయ్యారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామం. అక్కడ గ్రామ దేవత పండగ ఘనంగా జరుగుతుంది. బొడ్డువారి కుటుంబీకులు ఒడ్డు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితోపాటు అన్నదమ్ములైన జోగ రాము, జోగ దేముళ్లు మద్యం సేవించారు. సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆవు దూడ.. తన తల్లి దగ్గర పాలు తాగుతోంది. దాన్ని తమ్ముడు దేముళ్లు దానిని సరదాగా అదిలించాడు. దీంతో అన్న రాము ఆగ్రహంతో తమ్ముని ప్రశ్నించాడు. ఆవు పెయ్యిని ఎందుకు అదిలించావంటూ దేముళ్ళు ను అన్న రాము మందలించాడు. ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో ఊగిపోయిన దేముళ్లు.. తన వద్ద వున్న నాటు తుపాకీని రాముపై ఎక్కువ పెట్టాడు. అప్రమత్తం అయ్యేలోపే కాల్పులు జరిపాడు. నాటు తుపాకీ గుండు రాము శరీరంలోకి దూసుకెళ్లింది. దీంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు రాము. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చోడవరంలో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న కె.కోటపాడు సీఐ పైడంనాయుడు, ఇన్‌చార్జి ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లారు. పలువురుని విచారించారు. రాము మృతదేహాన్ని పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు దేముళ్లు పరారీలో ఉన్నాడు.

# తల్లికి వందనం పడిందా అని అడిగారు.?

### ఒక్క ఫోన్ కాల్‌తో అంతా పాయే

**సమాజంలో రోజు రోజుకు వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో..**

సమాజంలో రోజు రోజుకు వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఇప్పటికే విజయవాడ కమీషనరేట్ పరిధిలోని ప్రజలకు పలు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూనే ఉన్నారు పోలీసులు .. దాంతో ఈ మధ్య నగరంలో సైబర్ నేరాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. దాంతో సైబర్ నేరగాళ్ళు ఈ మధ్య మాలు కొత్త పుంతలు తొక్కుతూ అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వారికి ఫోన్ చేసి మీకు వివిధ పధకాల ద్వారా డబ్బులు పడేలాగా చేస్తాం అని మాయమాటల ద్వారా సైబర్ నేరాలు చేస్తున్నారు%ౌ% ఈ విధంగా తాజాగా నున్న



పోలీసు స్టేషన్ పరిదిలో ఇద్దరు మహిళలకు సైబర్ నేరగాళు ్ర ఫోన్ చేసి మీకు తల్లికి వందనం పడలేదా మీ అక్కౌంట్ హెూల్డ్ లో ఉంది అని చెప్పి వారి ద్వారా ఫోన్ నుండి పలు దఫాలుగా డబ్బులు వేరొక అక్కౌంట్ కు పంపించుకుని మోసం చేశారు%ౌ%అప్పటికే ప్రభుత్వ పథకం డబ్బులు కోసం ఎదురుచూస్తున్న ఆ తల్లులు వారి ఉచ్చులో పడి వారి చెప్పినట్లుగా చేస్తూ వారికి తెలియకుండానే వారి ఖాతా నుండి డబ్బులు వారికి పంపేశారు ఎంతకీ డబ్బులు పడకపోగా ఉన్న డబ్బులు పోగా మోసపోయినట్లు గుర్తించి పోలీసులు ఆశ్రయించారు%ౌ% దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. సైబర్ నరాల్లో చాలావరకు మోసాలు జరగడమే తప్ప డబ్బులు తిరిగి రావడం చాలా కష్టతరమవుతుందని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల సమయంలో సైబర్ నెరగాళ్ల వాటిని అడ్డుగా పెట్టుకుని ప్రజల అవసరాన్ని క్యాష్ చేసుకునే పనిలో పడ్డారని కాబట్టి వాటి పట్ల కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలంటున్నారు%ౌ% ప్రజలు చాలా అప్రమత్తంగా అనవసరంగా తెలియని వ్యక్తులకు ఫోన్ స్క్రీన్ షేరింగ్ చేయడం గాని, బ్యాంక్ వివరాలను గాని, ఓ.టి.పి.లను గాని చెప్పరాదని, వివిధ పథకాలకు డబ్బులు పడేలాగా చేస్తామని చెప్పి మీ అవసరాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ళు నేరాలు చేస్తారని ప్రజలు ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.

### చనిపోయాడని అంత్యక్రియలకు

## ఏర్పాట్లు చేశారు..

### శ్మశానానికి తీసుకెళ్లే సమయంలో..

**ఈ క్రమంలోనే శనివారం ఉదయం అభిమాన్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఆయనను ఆటోరిక్షాలో శివనేరి ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. డాక్టర్ అహుజా చెక్ చేసి చనిపోయాడని నిర్ధారించారు. దీంతో ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలకు ఏర్పాటు చేస్తుండగా అతను ఊపిరి పీల్చుకోవడాన్ని కుటుంబీకులు గమనించారు. వెంటనే అతన్ని మరో ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. స్పృహలోకి వచ్చిన అతడు..తన బంధువులతో కలిసి సంతోషంగా భోజనం చేశారని చెప్పారు.**

ఓ వ్యక్తి చనిపోయాడని అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుంటే ఉన్నట్టుండి అతడు ఊపిరి తీసుకున్నాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని థానేలో జరిగింది. ఉల్హాస్‌నగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించినట్లు ప్రకటించిన వ్యక్తి అంత్యక్రియలకు ముందు సజీవంగా కనిపించడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం, జెజె



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అభిమాన్ గిర్ధర్ అనే 64ఏళ్ల క్యాన్సర్ పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో 15 రోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం అభిమాన్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఆయనను ఆటోరిక్షాలో శివనేరి ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. డాక్టర్ అహుజా చెక్ చేసి చనిపోయాడని నిర్ధారించారు. దీంతో ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలకు ఏర్పాటు చేస్తుండగా అతను ఊపిరి పీల్చుకోవడాన్ని కుటుంబీకులు గమనించారు. వెంటనే అతన్ని మరో ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. స్పృహలోకి వచ్చిన అతడు..తన బంధువులతో కలిసి సంతోషంగా భోజనం చేశారని చెప్పాడు. కానీ, ఆస్పత్రి సిబ్బంది చేసిన నిర్వాకంతో అభిమాన్ కుటుంబీకులు ఆగ్రహాన్ని రేకెత్తించింది. దీంతో ఆస్పత్రి వర్గాలను నిలదీయటంతో తమ పొరపాటును అంగీకరించారు.

### భారత్-పాక్ ఒప్పందంలో

## మీ ప్రమేయం లేదు

### ట్రంప్‌తో మోదీ స్పష్టం

**పాకిస్థాన్ అభ్యర్థన మేరకే 'ఆపరేషన్ సిందూర్'ను నిలిపివేశామని ప్రధాని మోదీ తెలిపారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని స్పష్టం చేశారు.**

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తామే ఆపామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పదేపదే చాటుకున్న సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర చర్చే నడిచింది.



ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి. ఈక్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారిగా దీనిపై స్పందించారు. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి స్పష్టంగా చెప్పినట్లు కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. "జీ7 శిఖరాగ్ర సదస్సు అనుబంధంగా ప్రధాని మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగాల్సి ఉంది. అయితే, అమెరికా అధ్యక్షుడు ముందుగానే వెళ్లిపోవడంతో వీరు సమావేశం కాలేకపోయారు. అనంతరం వీరిద్దరూ 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత ట్రంప్.. మోదీకి ఫోన్ చేసి సంతాపం తెలియజేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అండగా ఉంటామన్నారు. ఆ తర్వాత నుంచి నుంచి వీరిద్దరూ మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. కాబట్టి.. 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి వివరించారు" అని మిస్రీ తెలిపారు. "పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు. భారత్-పాకిస్థాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్-పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి. పాక్ (%ఞుఎఱఞుఅ%) అభ్యర్థన మేరకే 'ఆపరేషన్ సిందూర్'ను నిలిపివేశాం. ఇప్పుడు, ఎప్పుడూ.. భారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పారు. ఈ విషయంపై భారత్‌లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం ఉంది" అని మిస్రీ వివరించారు. ఇక కెనడా నుంచి తిరిగివెళ్తుండగా అమెరికా రావాలని ట్రంప్.. మోదీని ఆహ్వానించినట్లు మిస్రీ తెలిపారు. అయితే, ముందస్తు షెడ్యూల్ కారణంగా తాను రాలేనని భారత ప్రధాని వివరించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ద్వైపాక్షికంగా భేటీ కావాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించినట్లు చెప్పారు. "భారత్‌లో జరిగే క్వాడ్ తదుపరి సమావేశం కోసం ట్రంప్‌ను మోదీ ఆహ్వానించారు. దీన్ని అంగీకరించిన అమెరికా అధ్యక్షుడు.. భారత్‌లో పర్యటించేందుకు ఉత్సుకతతో ఉన్నానని తెలిపారు" అని మిస్రీ వెల్లడించారు.

### విశాఖలో యోగా డే.. 10వేల మంది పోలీసులతో భద్రత: డీజీపీ హరీశ్ గుప్తా

ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రికార్డు సృష్టించేలా నిర్వహించబోతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సమయం సమీపిస్తుండటంతో ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసినట్టు డీజీపీ చెప్పారు. ప్రధాని మోదీతోపాటు వీఐపీలు వస్తున్నందున.. భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యోగా డే వేడుకల కోసం ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు వివరించారు. 12 వందలకుపైగా సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. యోగా డే ఏర్పాట్లను కమాండ్ కంట్రోల్ రూం నుంచి డీజీపీ పరిశీలించి పలు సూచనలు చేశారు



# శవాలతో రాజకీయ పునాది రాళ్ళు..!

**నీది ఒక బ్రతుకేనా జగన్ ...మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ఫైర్..!**



**మాచర్ల జూన్ 18 సూర్య న్యూస్ :** శవాలతో రాజకీయ పునాది రాళ్ళు వేసుకున్న నీచుడు జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్ అయ్యారు. సత్తెనపల్లి నియోజకవర్గం, రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటనపై బుధవారం జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ రాజకీయాల్లో జగన్ రెడ్డిలాంటి సైకో రాజకీయవేత్త మరొక ఉండరని మండిపడ్డారు.గత ఏడాది జగన్ మోసపూరిత మాటలు నమ్మి..ఎన్నికల్లో వైసీపీ గెలుస్తోందని కోట్లలో బెట్టింగ్ కాసి, అప్పులై, ఆత్మహత్య చేసుకున్న నాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడమేమిటని ప్రశ్నించారు. సోషల్ మీడియా ప్రచార పిచ్చితో కన్నుమిన్ను కానక కారుతో గుద్ది దళితుడిని పొట్టనపెట్టుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. మానసిన దౌర్భాగ్యుడు కోటలో ఉన్నా.., పేట లో ఉన్నా శవం రాజకీయం మాత్రం కామన్ ఎజెండా అని ఎద్దేవా చేశాడు. పల్నాడు ప్రజలకు ఏం చేశావని.. ప్రజలకు నీ సిగ్గులేని మొహం చూపించాడానికి వచ్చావని విమర్శించారు. ప్యాలెస్ నుంచి కాలకేయుడు కాలుబయటపెడితే చాలు.. పచ్చని చెట్లుతో పాటు ప్రజలకు సైతం ప్రమాదమేనని ఆరోపించారు.ఇప్పటికైనా మీ కారు టైర్ కింద నలిగిపోయిన దళిత వృద్ధుడు సింగయ్య కుటుంబానికి క్షమాపణ చెప్పి శవ రాజకీయాలు మానుకోవాలని జగన్ పల్నాడు పర్యటనను ఉద్దేశించి జూలకంటి హితవు పలికారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో...
# పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

**పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాండ ఆపాలి**

**కాకినాడ బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్:** భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు.యుద్ధోన్మాదాన్ని రగిలిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాండ ఆపాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల దేశవ్యాప్త పిలుపు లో భాగంగా మంగళవారం సాయంత్రం కాకినాడ నగరంలో




పాలస్తీనా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా క్రొవ్వొత్తులు వెలిగించి ప్రపంచ శాంతి వర్ధిల్లాలని నినదించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, సిపిఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె. వెంకటేశ్వర్లు, సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు ఏగుపాటి అర్జునరావు లు మాట్లాడుతూ 700 రోజు లుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ దారుణ మారణకాండ సాగిస్తుందన్నారు. ఇప్పటివరకు సుమారు 52,000 మంది మరణించారని వారిలో పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా లో జాతి హననం జరుగుతుందన్నారు. అమెరికన్ సామ్రాజ్య వాదం తన ఆయుధ వ్యాపార ప్రయోజనాల కోసం యుద్ధాన్ని రగిలిస్తోందన్నారు. దశాబ్దాలుగా భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలబడిందన్నారు. అయితే మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇజ్రాయిల్ పర్యటించిన తొలి భారత ప్రధానిగా నిలవడమే కాకుండా అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మన దేశాన్ని మార్చేస్తున్నారని విమర్శించారు. భారత సార్వభౌమత్వం కాపాడాలని ప్రపంచ శాంతి కోసం భారతదేశ నిలబడాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. తాజాగా ఇజ్రాయిల్ ఇరాన్ మీద దాడి చేయడం ఇరాన్ ప్రతిదాడి చేయడం పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం రగిలిస్తోందన్నారు. యుద్ధం ఏ రూపంలో జరిగిన ప్రపంచ మానవాళికి అత్యంత నష్టదాయకమని తెలిపారు. ఇప్పటికే ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని యుద్ధం వల్ల ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగి పరోక్షంగా ఆయా దేశాల ప్రజలపై పన్నుల భారం ధరల భారాలు పెరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా శాంతి కోసం పాలస్తీనాకు అండగా నిలబడాలని వామపక్షాలు కోరుతున్నాయన్నారు. మసీదు సెంటర్ నుండి గ్లాస్ హౌస్ సెంటర్ మీదుగా దేవాలయం వీధి నుండి బాలాచెరువు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, ఎ. భవాని, కె. అప్పలరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు రాజకుమార్, రాంమోహన్, వీరబాబు, రాజేష్, శ్రీను, వెంకట రమణ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు కె. అప్పలరాజు, విజయ్ బాబు, సిపిఎం నాయకులు మోర్త రాజశేఖర్, సిహెచ్. రాజ్ కుమార్, కె. వీరబాబు, సిహెచ్. రమణి, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కె. సింహాచలం, టి. రాజా, సిహెచ్. అజయ్ కుమార్, మేడిశెట్టి వెంకటరమణ, మలక వెంకట, నాగలక్ష్మి, వేణు, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకం రైతులకు
# లాభదాయకం

**తుగ్గలి జూన్ 18 సూర్య న్యూస్:** పండ్లతోటల పెంపకం లాభదాయకం అని క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ రత్నం తెలిపారు.బుధవారం ఆయన మండల కేంద్రమైన తుగ్గలిలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యాలయంలో



ఎంపీడీఓ విశ్వమోహన్,ఏపీవో హేమసుందర్ ఆధ్వర్యంలో టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ లతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంనకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.యస్సి,ఎస్టీ,చిన్న సన్నకారు రైతులు మామిడి,చీని,బత్తాయి,జామ, థైవాన్ జామ,సపోట,కొబ్బరి, చింత,డ్రాగన్ ఫ్రూట్,సీతాఫలం, అంజీర,దానిమ్మ,నేరేడు,యాఫిల్ బెర్, పండ్లతోటలతొ పాటు మునగ, గులాబీ,మల్లెపూల తోటల సాగుచేస్తే మూడు సంవత్సరాలపాటు నిర్వాహణ ఖర్చులు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బిందు సేద్యం,తుంపర సేద్యం కోసం యస్సి,ఎస్టీ రైతులకు వంద శాతం, బిసి,చిన్న,సన్నకారు రైతులకు డెబ్బై శాతం రాయితీ ఇస్తుందని ఆయన తెలిపారు.ఆసక్తి గల రైతులతొ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్,జాబ్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకొని, ఆన్లైన్ చేయాలని తెలిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పండ్లతోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఏపీవో తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంద్వారా పండ్లతోటల పెంపకానికి రైతులను ఒప్పించాలని ఎంపీడీఓ తెలిపారు.ఈకార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు

## జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్

### తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు మేలు

**కాకినాడ బ్యూరో జూన్ 18సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో మొదటి దశలోనే తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చిందన్నారు. గత పాలనలో ఈ పథకం కేవలం 42 లక్షల మందికి మాత్రమే పరిమితమైందని ఇప్పుడున్న ప్రభుత్వ హస్తక్షేపంతో ప్రతి విద్యార్థికి మేలు జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతిపక్ష వైకాపా నాయకులు బాధ్యతారహితంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజల అవగాహనను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలు ఇప్పటికే వారి అసత్య ప్రచారాన్ని తిరస్కరిస్తున్నారు అన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అనే భావనలు లేకుండా విధ్వంసం, అక్రమాలు, అన్యాయాలే కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదిలోపే రోడ్లు నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేశారని తెలిపారు.అమరావతి



విధ్వంసం, ప్రజా వేదిక కూల్చివేత వంటి చర్యలు అప్పటి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతను తెచ్చిపెట్టినాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను వరుసగా ప్రవేశపెడుతున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు సమన్వయంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉంగరాల బూరిబాబు, ఎండి జహీరుద్దీన్ జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వామివారికి హంస వాహనం

**విడవలూరు జూన్ 18 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు స్వామివారికి హంస వాహనోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కృప కటాక్షములు అందుకోవాలని ఆయన కోరారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు
# అవగాహన కార్యక్రమం

**హిందూపురం టౌన్ మే 18 సూర్య న్యూస్:** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మలుగూరు,బీరేపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో హిందూపురం మండల వ్యవసాయ



అధికారి, ఆర్.సురేంద్ర నాయక్ అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మలుగూరు నందు రైతు అశ్వర్థనారాయణ ఒక ఎకరా పొలంలో ప్రకృతి వ్యవసాయంలోనీ పిఎండిఎస్ పద్ధతి (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ద్వారా 5 రకాల ప్రధాన పంటలు సజ్జలు, అలసందలు, అనుములు , కందులు, మొక్కజొన్నలు మరియు బయోడైవర్సిటీ చెందిన 20 రకాల పంటలకు సంబంధించిన విత్తనాలు ముఖ్యముగా తీగజాతి ఆకుకూరలు,కూరగాయలు వీటన్నిటి విత్తనాలను బీజంమృతంతో కలిపి విత్తన శుద్ధి చేసి మరియు ఘన జీవామృతం తో కలిపి పొలం లో వెదజల్లడం జరిగినది . తర్వాత తొలకరి చినుకులకి మొలకలు రావడం జరుగు తుందని రైతులకు తెలియజేశారు.ఉద్యాన శాఖాధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ డ్రిప్ , స్ప్రింక్లర్స్ రాయితీతో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత,రైతు సేవా కేంద్రం సిబ్బంది క్రిష్ణ, ప్రకృతి వ్యవసాయం అధికారి రవీంద్ర, సంజీవప్ప, నరసింహ మూర్తి , రైతు సోదరులు పాల్గొన్నారు.

## ప్రయివేటు పాఠశాలలో ఫిజు బోర్డులు
# ఏర్పాటు చేయాలి -ఎస్ఎఫ్ఐ నాయకులు

**తల్లికి వందనం ప్రతి ఒక్క విద్యార్థికి వేయాలి**

**హొలగుంద జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ప్రయివేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫిజు బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున



అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు కూడా అధిక ధరలకు ప్రత్యేక ఫిజులు కూడా వసూలు చేస్తున్నారని, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు అనుగుణంగా వసతులు కూడా ఏర్పాటు చేయించాలి అదేవిధంగా పాఠశాలల బస్సులు,ఇతర వాహనాలు కూడా సరియైన పిట్ నెస్ లేకుండా నడుపుతున్నారు. చిన్న చిన్న వాహనాల్లో విద్యార్థులు ఇబ్బంది పదేవిదంగా చిన్న వాహనాల్లో కూడా విద్యార్థులను తీసుకు రావడం జరుగుతుంది. ఇలా చిన్న వాహనాల్లో కాకుండా విద్యార్థులు సౌకర్య వంతంగా ఉండేలా చూడాలని అదేవిధంగా మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం ఇవ్వాలి అని మండల విద్యా అధికారి జగన్నాథం కు భారత విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల జీవో నెంబర్ 05 ను సవరించండి

**ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకై ప్రత్యేక కమిటీని నియమించాలి**

**సొంత మండలాలలో బదిలీలకు అవకాశం కల్పించాలి**

**ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్**

**గుంటూరు జూన్ 18 సూర్య న్యూస్ :** సచివాలయ ఉద్యోగుల బదిలీల కొరకు ఇచ్చిన జీవో నెంబర్ 05 ను సవరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు. బుధవారం నాడు గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ ఐఎఫ్ఎస్సి ను కలిసి సచివాలయ ఉద్యోగుల సమస్యపై వినతి పత్రం




అందించారు. ముఖ్యంగా సచివాలయం ఉద్యోగుల బడ్జెట్లో కొరకు ఇచ్చిన జీవో నెంబర్ 05 ను సవరించాలని, అదేవిధంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సొంత మండలాలలో బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన సంఘాలలో పనిచేస్తున్న ఆఫీస్ బేరర్లకు బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలని, అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలని, ప్రస్తుతం జరుగుతున్న బదిలీల అత్యంత పారదర్శకంగా జరపాలని కోరారు. అదేవిధంగా సచివాల ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగా చేసినందున రావలసిన బకాయిలు, సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపు, స్పష్టమైన సర్వీస్ రూల్స్ మెరుగైన పదోన్నతి ఛానల్ సర్వీస్ లో నుంచి విముక్తి,, ఉద్యోగుల సమస్యలపై ఆర్థిక, ఆర్థికేతర వివిధ విభాగాల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు.

**సానుకూలంగా స్పందించిన సచివాలయ శాఖ డైరెక్టర్ శివప్రసాద్** ...సచివాలయ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ సచివాలయం ఉద్యోగులకు సొంత మండలంలో బదిలీలకు సంబంధించిన అంశాన్ని సానుకూలంగా స్పందిస్తూరాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్తానని సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసే అంశం ప్రాథమికంగా పరిశ్రమంలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్వా మధు, పశ్చిమగోదావరి జిల్లా నాయకులు ఉమర్ అలీషా, కృష్ణాజిల్లా నాయకులు అరీఫ్, మిర్జా ఆలీ, రామకృష్ణ, గుంటూరు జిల్లా నాయకులు జానీ, గోపికృష్ణ, ధర్మేంద్ర, శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా నాయకులు నవీన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# యోగా డే ను విజయవంతం చేయండి..సింహాద్రి జనార్ధన్

**తాళ్ళపూడి జూన్ 18 సూర్య న్యూస్ :** యోగా మాస్టర్ నక్కా వేంకటేశ్వర రావు ఆధ్వర్యం లో ఈ నెల 20 వ తేదీన తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న స్థలం లో యోగా విద్యార్థులచే ప్రదర్శన ఉన్నది అని కావున అందరూ ఉదయం 8 గంటలకు విచ్చేసి విజయవంతం చేయండి అని విశిష్ట దాత సింహాద్రి జనార్ధన్ అన్నారు. కార్యక్రమా నికి 5000 ఆర్థిక సహాయం అందించారు. యోగా మాస్టర్



వేంకటేశ్వర రావు మాట్లాడుతూ మా ట్రైనింగ్ సెంటర్ నందు శిక్షణ తీసుకున్న విద్యార్థులచే యోగా ప్రదర్శన చేయిస్తున్నాం అని అందరూ వచ్చి మా విద్యార్థులను అభినందించాలి అని అన్నారు.గ్రామం లో అందరికీ కరపత్రములు పంచుతున్నట్లు ఏ.ఎస్. ఓ జోడాల అన్నారు.ఈ కార్యక్రమం లో గనిరాజు, సందీప్ ఉన్నారు.

# 411వ శ్రీ విజయేంద్రతీర్థుల ఆరాధన మహొత్సవ ఆహ్వాన పత్రిక

**ఆరాధన మహొత్సవ కార్యక్రమానికి మంత్రాలయం పీఠాధిపతికి ఆహ్వానం అందించిన హొళగుంద పవన్ కుమార్ స్వామి**

**హొళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో వెలసిన శ్రీ విజయంద్ర తీర్థ స్వాముల ఆరాధన మహొత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికను బుధవారం స్థానిక పూజారులు మరియు హెచ్ జే పవన్ కుమార్ స్వామి మంత్రాలయం మఠాధితులు పీఠాధిపతులైన శ్రీ సుభుదేంద్ర తీర్థుల వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వామివారి ఆరాధన ఉత్సవాలు ఉంటాయని ఇందుకు మంత్రాలయం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు రావాలని వారు ఆహ్వానం పలికామన్నారు.ఆరాధనలు పూజలు అభిషేకాలు జరుగుతా యని ఇందుకు భక్తాదులు తరలిరావాలని సూచించారు. అలాగే ఈ ఆరాధన ఉత్సవాలలో భాగంగా 24వ తేదీన మహారథోత్సవం మేళ తాళాలు భజనలు కోలాటాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.





సూర్య
గురువారం 19 జూన్, 2025

## కుమ్మవారు మా పార్టీలో ఉంటే

# నీకేంటి అభ్యంతరం..?

### రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం? మాత్రమే నడుస్తోంది...!

### సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు

### కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం జగన్

**పల్నాడు బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్ :** చంద్రబాబు.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా? కుమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం అంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలదీశారు. వైయస్ ఆర్‌సీపీలోని కమ్మవారిని చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుకి ఊడి గం చేయడానికి సిద్ధంగా లేడనే దేవినేని అవినాష్‌ను వేధిస్తున్నారని, ఏం పాపం చేశాడని వల్లభనేని వంశీని జైల్లో పెట్టి వేధిస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు శాడిజానికి వల్లభనేని వంశీ బాధపడుతున్నాడని, కొడాలి నాని ఏం పాపం చేశాడని కేసు పెట్టారని నిలదీశారు. కేసులు పెట్టి వేధించాంటూ ధ్వజమెత్తారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పోలీసుల వేధింపుల తాళలేక ఆత్మహత్య చేసుకున్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్త, గ్రామ ఉప సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించి, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది పూర్తిగా పక్కకు పోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్న నిదర్శనం..ఈ రోజు నా పక్కనే ఉన్న వెంకటేశ్వర్లు అన్న. వెంకటేశ్వర్లు కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉప సర్పంచ్.










ఈరోజు ఎలాంటి దారుణమైన పరిస్థితుల్లో ఈరోజు అన్న ఇక్కడ నిల్చొని ఉన్నాడు? ఎలాంటి దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయనడానికి నిదర్శనం అన్నారు.

**టీడీపీకి ఫలితాలు అనుకులంగా వచ్చిన మరుక్షణమే..** ఫలితాలు టీడీపీకి అనుకూలంగా వచ్చిన మరుక్షణమే నాగమల్లేశ్వరరావును సెల్ లో వేశారు.టీడీపీకి అనుకూలంగా ఫలితాలు రావడం మొదలయ్యాక ఈ గ్రామంలో నాగమల్లేశ్వరరావు ఇంటిపై అంటే వెంకటేశ్వర్లు అన్న ఇంటిపై తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు రాళ్లు విసిరారు. నాగమల్లేశ్వరరావును స్టేషన్లో ఉంచి, ఊర్లోకి వెళ్లడానికి వీల్లేదని, ఊరు విడిచిపెట్టి పోవాలని, లేకపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సాక్షాత్తూ సీఐ రాజేషే చెప్పాడు. రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాదు.. కాల్చి చంపుతామని కూడా సాక్షాత్తూ సీఐ రాజేష్ అనే వ్యక్తి బెదిరించడం కూడా జరిగింది. ఆశ్చర్యం ఏమిటంటే జూన్ 4వ తేదీన కౌంటింగ్ మొదలైతే.. జూన్ 5వ తారీఖు రాత్రి దాకా నాగమల్లేశ్వరరావును స్టేషన్లోనే ఉంచుకున్నారు. అవమానించారు. బెదిరించారు. ఆయన మీద చెయ్యకూడని నేరాలన్నీ కూడా చేశారు. 5వ తేదీ రాత్రి తనను విడిచిపెట్టారు. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లాడు. ఈ సీఐ, ఈ పోలీసులు వీళ్లు బెదిరించిన తీరు, అవమానించిన తీరు.. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లి వాళ్ల నాన్నకు ఫోన్ చేశాడు. పోలీసులు ఏరకంగా అవమానించారు, ఏరకంగా బెదిరించారు, ఏ రకంగా కొట్టారు.. ఇటువంటి విషయాలన్నీ వాళ్ల నాన్నకు చివరి సారిగా ఫోన్లో చెప్పి ఆత్మహత్య చేసుకునే కార్యక్రమానికి తాను వెళ్లిపోయాడు. వెంటనే తన కొడుకు నాగమల్లేశ్వరరావును కాపాడుకునేందుకు వెంకటేశ్వర్లు అన్న హుటాహుటిన గుంటూరుకు వెళ్లి కొడుకును హాస్పిటల్లో చేర్పించాడు. ఆ ట్రీట్మెంట్ జరుగుతుండగా జూన్ 9న నాగమల్లేశ్వరరావు ప్రాణాలు విడిచాడు.

**మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు...**ఏం పాపం చేశారని మా పార్టీకి చెందిన వినుకొండ, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మీద అక్రమ కేసులు పెట్టారు. ఆయన కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు రీయిబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోగా కాలేజీలో తనిఖీల పేరుతో చిత్రహింసలకు గురిచేస్తున్నారు. మా పార్టీ సానుభూతిపరుడైనందుకు ఇదే కమ్మ సామాజికవర్గానికి చెందిన సినీ నటుడు, దర్శకుడు, డైలాగు రైటర్ పోసాని కృష్ణమురళిని నెలరోజులపాటు జైళ్లలో నిర్బంధించి వేధించారు. అక్రమంగా 9 కేసులు బనాయించి శ్రీకాకుళం నుంచి కడప దాకా రకరకాల స్టేషన్లు తిప్పుతూ ఇబ్బంది పెట్టారు. ప్రముఖ సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ ఏం పాపం చేశాడని ఆయనకు వైజాగులో స్టూడియో నిర్మాణం కోసం ఇచ్చిన భూములు రద్దు చేసారని అన్నారు.చంద్రబాబు పాలనలో రైతులు, చదువుకుంటున్న పిల్లలు, అక్కచెల్లెమ్మలు.. ఎవరూ సంతోషంగా లేరు.చంద్రబాబు అబద్ధాలు, మోసాలు, వెన్నుపోట్లకు అన్ని వర్గాలు బలైపోయాయి. రెడ్ బుక్ రాజ్యాంగంతో విచ్చలవిడి అవినీతితో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నాశనం అయిపోయాయి. ఈ పరిపాలన ఎక్కువ రోజులు నడవదు. దేవుడు, ప్రజలు గట్టిగా మొట్టికాయలు వేసే రోజు తొందర్లోనే వస్తుందని ఖచ్చితంగా చెబుతున్నా అంటూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు.

## బదిలీపై వెళ్తున్న ఏవో వరప్రసాద్‌కు పత్రిక విలేకరులు సన్మానం

**పెద్దకడబూరు జూన్ 18 సూర్య న్యూస్ :** మండలఅధికారి వరప్రసాద్ బదిలీపై వెళుతున్న సందర్భంగా బుధవారం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మండల కార్యదర్శి బజారి, సుశీంద్ర,రుషి, జనసేన మండల అధ్యక్షుడు గణేష్ బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏవో వరప్రసాద్ కు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఏవో వరప్రసాద్ రైతులకు అన్ని విధాలుగా తోడుంటూ మండలానికి చేసిన సేవలను గుర్తు చేశారు.రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ సాగు అభివృద్ధికీ కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గజేంద్ర రెడ్డి , ఎల్లప్ప, బ్రహ్మయ్య, హనుమంత్ రెడ్డి, పెద్దకడబూరు మండలానికి చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమానులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు : తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్ :** ప్రతి రోజు ప్రతి ఒక్కరూ కూడా యోగాను యోగా చేయడంవల్ల ఆరోగ్యంగా జీవనాన్ని గడపవచ్చు అని చిప్పగిరి మండల తాసిల్దార్ ఇజాజ్ అహమ్మద్ ప్రజలకు తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మరియు రేషన్ డీలర్లు యోగా కేజీబీవీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయునిరాలు ఆధ్వర్యంలో యోగా చేసి చూపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వల్ల మానసికంగా,శారీరకంగా కూడా మనిషిని దృఢంగా తయారు చేస్తుందని, జీవితంలో స్థిరమైన వైఖరిని కొనసాగించడానికి వివిధ మార్గాలను పెంపొందిస్తుందని తెలిపారు. అదేవిధంగా వివిధ కార్యకలాపాలకు కోసం మనలో నైపుణ్యాలను పెంచుతుందని, యోగ శరీరం మనసు యొక్క కలయిక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా వారి జీవితంలో కొద్దిపాటి సమయాన్ని యోగ కోసం కేటాయించి వారు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నారాయణ, ఆర్ఐ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్, మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ కార్యదర్శిలు, విఆర్ఏ లు మరియు మండలం లోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.





## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు...

# స్వీకరించిన వేణుగోపాల్ రెడ్డి

**తాళ్ళపూడి జూన్ 18 సూర్య న్యూస్ :** మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఎంపీపీ జొన్నకూటి పోసిరాజును మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా పలు అభివృద్ధి పథ కాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా దేవరపల్లి నుండి తాళ్లపూడి మండలానికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు మండల ఎంపీడీవో గా విధులు నిర్వహించిన టిబివి రమణ కొవ్వూరు కు స్థాన బదలం అయినట్లు తెలిపారు.



# అక్రమంగా మట్టి ఇసుక తరలింపు..

### రెండు జెసిబిలు, లారీలు సీజ్

**కోనసీమ/పి.గన్నవరం జూన్ 18 సూర్య న్యూస్ :** నాలుగు లారీలు, రెండు జెసిబి మిషన్లు అధికారులు సీజ్ చేశారు. బుధవారం ఇసుక మట్టి అక్రమ తవ్వకాల పై భూగర్భ, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా చేపట్టిన సాధారణ తనిఖీలలో మండల పరిధిలో బెల్లంపూడి గ్రామం నందు ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న నాలుగు లారీలు రెండు జెసిబి మిషన్లు గుర్తించి అక్కడికక్కడే సీజ్ చేసినట్లు భూగర్భ గనుల శాఖ రియాల్టీ ఇన్స్పెక్టర్ టి సుజాత బుధవారం తెలిపారు.ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్య లు గైకొనడం జరుగు తుందని ఆమె హెచ్చరిం చారు. తప్పనిసరిగా ఇసుక మట్టి తవ్వకాలకు సంబంధించి పక్కాగా అనుమ తులు పొందా లని లేనిపక్షంలో శాఖ పరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ పి శ్రీ పల్లవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ బ్యాగుల పంపిణీ

**రాయదుర్గం జూన్ 18 సూర్య న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుమ్మఘట్టలోఈ విద్యా సంవత్సరం 2025 %-% 2026 పాఠశాలలో చదివే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల్లప్ప, సర్పంచ్ కేకే విజయలక్ష్మి, సదాశివ ఆధ్వర్యంలో వారి చేతులమీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. వీటితో పాటు, ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్స్ అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల్లప్ప, సర్పంచ్ కేకే విజయలక్ష్మి,సదాశివ,స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్.కె యశోదర, వైస్ చైర్మన్ సత్యశ్రీ హెచ్ఎం.మరియు గ్రామ పెద్దలు సిద్ధ లింగప్ప,లోకేష్ రఘు,స్కూల్ కమిటీ సభ్యులు రామాంజనేయులు,అన్వర్ భాష మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 3 ఆధార్ నెంబర్లపై...

# 10 కుటుంబాలకు సర్వీస్ లింక్

**పామిడి జూన్ 18సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కట్టకిందపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మాజీ ఉప మండలాధ్యక్షురాలు పెరమసాని లక్ష్మీదేవమ్మ కుటుంబాని చెందిన టిడిపి సీనియర్ నాయ కుడు పెరమసాని రామాంజ నేయులు ఆధార్ నంబర్ 83268789 2708, అలాగే ఆయన భార్య రమాదేవి ఆధార్ నెంబర్ 47627189975, అతని మరదలు పెరమసాని హరిత ఆధార్ నెంబర్ 5880997 28380 ఈ ముగ్గురుఒకే కుటుంబానికి చెందినవారు.ఈ మూడు ఆధార్ నంబర్లపై 10 కుటుంబాలకు ట్రాన్స్కో సర్వీస్ మంజూరు చేసి మీటర్లు బిగించారని ఆ కుటుంబాలలో ఎవరైనా విద్యుత్ పొయ్యిలు (స్టవ్)లు కానీ వాటర్ హీటర్లకు వాడుతున్నా ఆకస్మికంగా ట్రాన్స్కో స్పెషల్ స్క్వాడ్ దాడి చేస్తే మాపై కేసు నమోదు అవుతుందని ఆందోళన చెందుతున్నారు. వీటిని పరిశీలించి ఈ సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్కో అధికారులకు విన్నవించిగా నిమ్మకు నీఏరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని పెరమసాని రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటివి మండలంలో కొన్ని వందలు విద్యుత్ సమస్యలు కలవని పలువురు ప్రజలు వాపోతున్నారు.ఇలాంటి కుటుంబాలు ఎన్నో ఉన్నాయి అలాంటి వారిపై చర్యలు తీసుకొని అందరికీ న్యాయం చేయాలని రామాంజనేయులు కోరుతున్నారు.



## వార్డు సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న

# మాజీ కౌన్సిలర్ దేశి శేఖర్ రెడ్డి

**మిర్యాలగూడ జూన్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీలో డంపింగ్ యార్డ్ ల చెత్త చెదారం ప్రదేశాలను గుర్తించి మున్సిపల్ అధికారులకు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి బుధవారం తెలియజేయగా వెంటనే జెసిబి తో శుభ్రం చేయించారు. వార్డుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు చెత్త ఆటో రావడం లేదు ఒక్కోసారి వారానికి రెండు సార్లు మాత్రమే చెత్త ఆటో రావడం జరిగేది. సమస్యను గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించుకోన్నా,మేము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగానే ఉంటూ మా సమస్య పరిష్కారానికి సహకరించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు సమస్యలను తెలియజేశారు. 20వ వార్డు చాలా పెద్దది గా ఉండి దాదాపుగా 20 అపార్ట్మెంట్లను కలిగి ఉన్నదని ఇట్టి వార్డుకు చెత్త ఆటో రోజు రాక పోవడం వలన స్థానిక ప్రజలు అదేవిధంగా చుట్టుపక్కల షాపులవారు బండ్ల మీద చిరు వ్యాపారాలు నిర్వహించే వారు చెత్తను వార్డులో ఎక్కడపడితే అక్కడ వేసి రెడ్డి కాలనీ నీ అపరిశుభ్రంగా చేస్తున్నారని అదేవిధంగా వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది కూడా సరిపోవటం లేదని ఎమ్మెల్యే కి తెలియజేయగా వారు వెంటనే స్పందించి కొత్త ఆటో రెడ్డి కాలనీకి కేటాయించడం జరిగింది.పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచుతామని హామీ ఇచ్చారని మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలియజేశారు.రెడ్డి కాలనీ ప్రజలు ఎమ్మెల్యే చేపట్టిన మన మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకుంటూ వార్డ్ లో ఎక్కడ చెత్త వేయకుండా ఇంటి ముందుకు ఆటో వచ్చినప్పుడే అందులోనే చెత్త వేయాలని దేశి శేఖర్ రెడ్డి కోరారు.



# పర్యాటక కేంద్రంలో పరిశుభ్రత పాటించారా..?

**చిలమత్తూరు జూన్ 18సూర్య న్యూస్ :** మండల పరిధిలో నీ వీరాపురం సైబిరియన్ పక్షులకు పుట్టినిల్లు పర్యటక కేంద్రం గా గుర్తింపు ఉంది, ఇంత మంచి పేరు ఉన్న గ్రామంలో పర్యాటకులు చుస్తే చేట్లపై అందమైన పక్షులు, కింద కాలనీల లో చెత్త కుప్పల దురవాసన, ఎక్కడ చూసిన అపరిశుభ్రత ఎస్. సి.(అంబేద్కర్ నగర్) కాలనిలో గత 20రోజుల క్రితం మురికి కాలువలు ను కార్మికుల చేత శుభ్ర పరిచారు, అనంతరం చెత్తను కుప్పలు కుప్పలుగ రోడ్డు కీ అడ్డం గా వేశారు, అసలే సైబిరియన్ పక్షులు ఉండే ప్రాంతం కావడం తొ పర్యాటకులు ముక్కున వేలేసుకుని పక్షులు ను చూస్తున్నారు, చెత్త రోడ్డు కీ అడ్డం ఉండడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 20రోజులు అయినా తీసిన చెత్తను తొలగించకుండా ఉండడం చూసి వచ్చిన పర్యాటకులు ఇక్కడ వాతావరణం ను యంతో గొప్పలు చెబుతారు.ఇక్కడ చుస్తే అధ్వనంగా ఉందని ఇక్కడ అధికారులు ఎవరు లేరా అంటూ ఇంత మంచి పక్షులు ఉన్న ఉరిలో మురుగు కాలువలు తీసిన చెత్త ఉండడం చుస్తే అధికార యంత్రాంగం నిద్రవస్థలో ఉందని చెబుతున్నారు, ఇక నైన అధికారులు నిద్రవస్థ నుండి మేల్కొని పర్యాటక కేంద్రం లో పరిశుభ్రత ను పట్టిస్తారో లేదో వేచి చూడాలి మరి..





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పర్యాటక కేంద్రంలో... పరిశుభ్రత పాటించారా..?

**చిలమత్తూరు జూన్ 18సూర్య న్యూస్ :** మండల పరిధిలో నీ వీరాపురం సైబిరియన్ పక్షులకు పుట్టినిల్లు పర్యాటక కేంద్రం గా గుర్తింపు ఉంది, ఇంత మంచి పేరు ఉన్న





గ్రామంలో పర్యాటకులు చుస్తే చేట్లపై అందమైన పక్షులు, కింద కాలనీల లో చెత్త కుప్పల దురవాసన, ఎక్కడ చూసిన అపరిశుభ్రత ఎస్. సి.(అంబేద్కర్ నగర్ ) కాలనిలో గత 20రోజుల క్రితం మురికి కాలువలు ను కార్మికుల చేత శుభ్ర పరిచారు, అనంతరం చెత్తను కుప్పలు కుప్పలుగ రోడ్డు కీ అడ్డం గా వేశారు, అసలే సైబిరియన్ పక్షులు ఉండే ప్రాంతం కావడం తొ పర్యాటకులు ముక్కున వేలేసుకుని పక్షులు ను చూస్తున్నారు,చెత్త రోడ్డు కీ అడ్డం ఉండడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 20రోజులు అయినా తీసిన చెత్తను తొలగించకుండా ఉండడం చూసి వచ్చిన పర్యాటకులు ఇక్కడ వాతావరణం ను యంతో గొప్పలు చెబుతారు.ఇక్కడ చుస్తే ఆధ్వనంగా ఉందని ఇక్కడ అధికారులు ఎవరు లేరా అంటూ ఇంత మంచి పక్షులు ఉన్న ఉరిలో మురుగు కాలువలు తీసిన చెత్త ఉండడం చుస్తే అధికార యంత్రాంగం నిద్రవస్థలో ఉందని చెబుతున్నారు, ఇక నైన అధికారులు నిద్రవస్థ నుండి మేల్కొని పర్యాటక కేంద్రం లో పరిశుభ్రత ను పట్టిస్తారో లేదో వేచి చూడాలి మరి...

# ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన సి.పి.ఐ నాయకులు

**చౌడేపల్లి జూన్ 18 సూర్య న్యూస్ :** పుంగనూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో గత వారం లో దాడిలో గాయపడిన గూడూరుపల్లి కి చెందిన వెంకట్రమణ దంపతులను



పరామర్శించాడు.ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలం లో దళితులు పై దాడులుఅధికమయ్యాయి.అంతే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని పలు చోట్ల ఇటువంటి దాడులు అధికమయ్యాయని ఆయన అన్నారు.అలాగే తెలంగాణ కు చెందిన ఒక యువకుడు కాలిన గాయాలతో ఉండగా అతన్ని పరామర్శించి,ఆరోగ్యం వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడుతూ రోగులు సౌకర్యాలు,వారికి ఇస్తున్న మందుల వివరాలు,భోజన సదుపాయం, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు తెలుసుకోవడం జరిగింది.అంతే కాకుండా శానిటేషన్ వర్కర్లు కు జీతభత్యాలు సక్రమంగా అందుతున్నాయా ? లేదా ? అని కూడా విచారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రామ్మూర్తి,ఉత్తరాది హరిప్రసాద్ లు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

**సబ్ కలెక్టర్ కి బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాలు ఫిర్యాదు**

**మిర్యాలగూడ జూన్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాల



ఆధ్వర్యంలోఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగాబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రతి ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘన పాల్పడుతూ 25% సీట్లు ఉచితంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికిని ఇవ్వకుండా స్కూలు లోనే పుస్తకాలు,నోట్ బుక్స్ యూనిఫామ్,షూస్,బెల్టు,టై లు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.అంతేకాకుండా అడ్మిషన్ ఫీజు ఒక్కొక్క విద్యార్థికి సుమారు 5000 రూపాయలు నుండి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అదేవిధంగా నర్సరీ పిల్లవానికి రూపాయలు 50,000 ఫీజులు సంవత్సరానికి, ఒకటవ తరగతి విద్యార్థికి సుమారు లక్ష రూపాయలు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను జలగలా పట్టి పీడిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో ఉండడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే సబ్ కలెక్టర్ గారు స్పందించి తరగతుల వారీగా విద్యార్థులకు తీసుకోవాల్సిన ఫీజుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీస్ బోర్డులో పెట్టించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, రాజు, నరేష్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప గణాంక అధికారి సోమరాజు సన్మానం

**కొవ్వూరు జూన్ 18 సూర్య న్యూస్ :** సాధారణ బదిలీలలో భాగంగా కొవ్వూరు డివిజన్ ఆర్.డి. ఓ కార్యాలయం లో పనిచేస్తున్న ఉప గణాంక అధికారి సోమరాజు భీమవరం





సి.పి. ఓ కార్యాలయం నకు బదిలీ అయ్యారు.వారి బదిలీ సన్మానం ఆర్.డి. ఓ కార్యాలయం కొవ్వూరు లో డివిజన్ ఏ.ఎస్. ఓ లు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి బదిలీ పై వచ్చిన జయ భారతి కి స్వాగతం పలికినట్లు ఆపేసా సెక్రటరీ జోడాల అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ.ఎస్. ఓ లు జోడాల, టి.వేంకటేశ్వర రావు, చిన్ని, అనీల్, చిన్నమ నాయుడు, సత్యవాణి పాల్గొన్నారు.

# తల్లికి వందనం విద్యార్థుల తల్లుల ఆనందం

**మండల ప్రధాన కార్యదర్శి గుడెల్ల నాగేంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబు, లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం**

**ఆత్రేయపురం జూన్ 18 సూర్య న్యూస్:** తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులు పడడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ చిత్రపటానికి మహిళా తల్లులు పాలాభిషేకం చేశారు.బుధవారం ర్యాలీ గ్రామం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్ల నాగేంద్ర ఇంటి దగ్గరలో లోకేష్ చంద్రబాబు చిత్రపటాలు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిలంతా కలిసి పాలాభిషేకం చేశారు.మూడు నుంచి ఐదు మంది పిల్లలు ఉన్న మహిళలకు అందరికీ రూ.13వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో అలాగే స్కూల్ మెయింటినెన్స్ 2000 మొత్తం 15000 శు



క్రవారం నగదు జమ కావడం ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనంద వ్యక్తపరిచారు. పిల్లల చదువులు ఇక తమ కుటుంబాలకు ఏమాత్రం భారం కాదని మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి పేరుతో రూ.15 వేలు ఇస్తానని చెప్పి గెలిచాక జగన్‌రెడ్డి కేవలం ఒక్కరికి మాత్రమే రూ.13 వేలు అందించినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం వర్తించేలా చేశారని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెల్ల నాగేంద్ర పేర్కొన్నారు.

# సీతపల్లి వాగులో ఇద్దరు యువకుల మృతి

**కోటికేశవరం గ్రామస్తులుగా గుర్తింపు**

**తూర్పుగోదావరి/రంపచోడవరం జూన్ 18 సూర్య న్యూస్:** మండలం లో సీతపల్లి వాగు మరోసారి ప్రాణాలను కబళించింది.మంగళవారం ఉదయం స్నానానికి వెళ్లిన ఇద్దరు






యువకులు నీట మునిగి మృతిచెందిన దుర్ఘటన కలకలం రేపింది. మృతులు తూర్పు గోదావరి జిల్లా కోటి కేశవరం గ్రామానికి చెందినవారిగా గుర్తిం చారు. ప్రత్యక్షసాక్షుల కథనం మేరకు, యువకులు వాగులోకి దిగి కొంత సేపటికే నీటి ప్రవాహం పెరగడం వల్ల ఒక్కసారిగా గల్లంతయ్యారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీస్, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతుల వివరాలు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తదుపరి పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పార్టీ గెలుపుకు కృషి చేశా

**దళితుడిని అయినందుకే నాపై కుట్రలు**

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా,ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



పథకం లో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ అనే నేను పనిచేస్తున్నాను. మండలంలో నేను తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేశాను. కానీ టీడీపీ పార్టీలో నేను దళితుడిని కాబట్టే కొంత మంది నాయకులు నన్ను వేధింపులకు గురిచేస్తున్నారు. బుధవారం విలేకరుల సమక్షంలో కుందనగుర్తి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభం అయినప్పటి నుండి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉన్నానని,కాబట్టే గతంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా తనను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల్లోను, సార్వత్రిక ఎన్నికలతో పాటు, 2024లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశానన్నారు. గత 18 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నానని,అందుకు నేను అంటే గిట్టనివారు నేను వైసీపీ కార్యకర్తగా చిత్రీకరించి నాపై బురద చల్లి నన్ను ఫీల్డ్ అసిస్టెంట్ నుండి తొలగించాలని చూస్తున్నారన్నారు.అయితే గ్రామంలో ఉన్న గ్రూపు రాజకీయాల వల్ల టీడీపీ పార్టీ కోసం కృషి చేసినప్పటికీ, నేను దళితుడనే చులకన చూపుతో నాపై వైఎస్ఆర్సిపి కార్యకర్తగా బురద చల్లుతున్నారని ఆరోపించారు. అప్పటికి,ఇప్పటికీ,ఎప్పటికీ నేను తెలుగుదేశం పార్టీ కార్యకర్తనే అన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**సహకార సంఘాల బలోపేతంపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం**

**తూర్పుగోదావరి /రాజానగరం జూన్ 18సూర్య న్యూస్:** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, సహకార సంఘాల బలోపేతం ద్వారా వారికి మరింత లబ్ధి చేకూర్చాలని





రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం మత్స్య శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారులు ప్రభు త్వం అందిస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని, అవసరమైన సాయం అందించేందుకు అధికారులు ముందుకు రావాలన్నారు. సహకార సంఘాల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసు కోకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. సమీక్షలో జిల్లా మత్స్య శాఖ అధికారి నిర్మల కుమారి, ఇతర అధికారులూ పాల్గొన్నా రు. మత్స్యకారులకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు.

# గత పాలనలో శంఖుస్థాపన చేసిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి

**లేనిచో దశల వారిగా నిరసనలు తెలుపుతాం**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు జూన్ 18 సూర్య న్యూస్:** మండల అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో రూ.150 కోట్ల నిధులతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వివిధ రకాల పనులకు శంఖుస్థాపన చేశారని ఆ పనులను



వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించాలని మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వద్దురా నాయనా కాంగ్రెస్ పాలనా అంటూ నినాదాలు చేసుకుంటూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కారం రామారావుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో మండల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శంఖుస్థాపన చేసిన వాటికి మంజూరైన నిధులను స్థానిక ఎమ్మెల్యే వెనక్కి పంపి అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ సెంటర్ నుండి బాంబే కాలనీ సుమారు 4 కిలోమీటర్లు వరకు సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు కోసం రూ.10 కోట్లు నిధులు, బాంబే కాలనీలో పాత గాంధీ విగ్రహం తొలగించి అదే స్థానంలో కొత్త కాస్య విగ్రహం పునరుద్ధరణ చేయుటకు రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ సెంటర్ నుండి చినరాయిగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తే కొద్ది దూరం వరకు మాత్రమే నిర్మాణం చేశారన్నారు. గత ప్రభుత్వం లో శంఖుస్థాపనలు చేసి నిధులు మంజూరు చేసిన వాటితో బేషరత్ గా పనులు ప్రారంభించాలని, లేనిచో దశల వారిగా నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, ఎస్సి సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, యువజన విభాగం నాయకులు బొశెట్టి రవి, సృజన్, ప్రభుదాస్, జావేద్ పాషా, బర్ల సురేష్, సఖిని బాబూరావు, పొడుతూరి విక్రమ్, మడివి వీరన్న, ఉపతల రామారావు, సాంబాయిగూడెం మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సారు పార్కు ఎక్కడ..!

**పార్కు స్థలాన్ని గాలికివదిలేసిన సంబంధిత అధికారులు..?**

**నంద్యాల జూన్18సూర్య న్యూస్:** పట్టణంలో అతిపెద్ద వార్డ్ అయిన 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ లో కుటుంబ మంతా సేదదీరేందుకు ఒక్క పార్కు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఎంతోమంది ఎమ్మెల్యేలు పనిచేసినా పట్టించుకున్నవారు లేరని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ నగర్ 38 వార్డు ప్రజలు 6 వేలకు పైగా జనాభా ఉండగా,ఎక్కడా వాకింగ్ చేయడానికి, సేదతీరడానికి కూడా అవకాశం లేదు.సాయంత్రం సమయంలో పిల్లలు, వృద్ధులు, మహిళలు సేద దీరెందుకు పార్కు లేకపోవడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు.

**మూతపడ్డ పార్క్:-** పట్టణంలో వైయస్సార్ నగర్ లో 17 ఏళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి పార్కుకు ఎకరా 10 సెంట్లు స్థలాన్ని కేటాయించారు అయితే ఆ పార్కును ఏర్పాటు చేయాలని ఆలోచన తర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు వార్డ్ నాయకులు కౌన్సిలర్లకు ప్రభుత్వ అధికారులు పట్టించుకునే పాపాన పోలేదు.


**పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం:** 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో మాజీమంత్రి శిల్ప మోహన్ రెడ్డి తనయుడు శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక పార్కు పూర్తి అవుతుందేమో అని వైయస్ నగర్ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు కానీ పార్కు విషయం పట్టించుకునే పాపాన పోలేదు పార్కు ఏర్పాటుకు అప్పుడు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చయ్యే అంచనా అవకాశముంది.మున్సిపల్ అధికారులు తెలిపారు అయితే వైసిపి ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి ఈ




పార్కును పట్టించుకోలేదు,దీంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రశాంతంగా వెళ్లి సేద దీరెందుకు అవకాశం లేకుండా పోయింది.

**కూటమి ప్రభుత్వంలోనైనా ఏర్పాటయ్యేనా...?...** కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా పార్కుకు మోక్షం లభిస్తుందా అని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు మున్సిపల్ అధికారులు అభివృద్ధి పనులకు ఈ పార్కుకు రూ.10 లక్షలు పైనే ఖర్చవుతుందని మున్సిపల్ అధికారులు ఇప్పుడు అంచనా వేసినట్లు సమాచారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి నిధులు విడుదలైతే పార్కు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవ తీసుకొని స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

**పార్కు ఏర్పాటు చేయాలి:** 38వ వార్డు వైయస్సార్ నగర్ స్థానికుడు





మధుసూదన్ రావు కిరాణా షాప్ నిర్వాకుడు పట్టణంలోని వైయస్సార్ నగర్ లో పార్కు లేక ఆహ్లాదం కరువైంది.కుటుంబాలతో కలసి సేదదీరేందుకు అవ కాశం లేదు.ఇప్పటికైనా నంద్యాల ఎమ్మెల్యే న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మున్సిపల్ అధికారులు స్పందించి పార్క్ ఏర్పాటు చెయ్యాలి.

**కలెక్టర్ ,మంత్రి దృష్టికి తీసుకెళ్తాం:**

**38వ వార్డు ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు**

మరుగున పడిన వైయస్సార్ నగర్ లోని గ్రీన్ పార్క్ ఏర్పాటుపై కలెక్టర్ న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్తాం.నిధులు విడుదల కోసం కృషి చేస్తాను.

# రామతీర్థంలో పోలం పిలుస్తుంది

**విడవలూరు జూన్ 18 సూర్య న్యూస్ :** మండలం లోని రామతీర్థం వరిని గ్రామాల్లో బుధవారం విడవలూరు మండలం వ్యవసాయ అధికారిని సిహెచ్ ఎస్ లక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం అవలంబించాలని సూచించడం జరిగింది. వరి మరియు వేరుశనగ పంటలలో కలుపు యాజమాన్యం మరియు విత్తన శుద్ధి గురించి రైతులకు వివరించినారు. అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మహేష్, పూజిత పంచాయితీ సెక్రెటరీ విజయలక్ష్మి ,విలేజి హెల్త్ అసిస్టెంట్ సౌజన్య సర్పంచి రావుల మల్లికార్జున స్థానిక నాయకులు బెల్లంకొండ శ్రీధర్, పుప్పాల వెంకటరమణయ్య, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా సమీరారెడ్డి

**సీతారామపురం జూన్ 18 సూర్య న్యూస్:** సీతారామపురంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా సిరిపురపు సమీరారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్త సాధారణ బదిలీలలో భాగంగా ఈమె కర్నూలు జిల్లా కోసిగి ఆదర్శ పాఠశాల నుండి నుంచి బదిలీపై సీతారామపురం ఆదర్శ పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులలో అంకితభావం తో పనిచేసి పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణతతో విద్యార్థులు మంచి మార్కులు పొందేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.



### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్లో

## విద్యా కిట్లను పంపిణీ


**శిరివెళ్ళ జూన్18సూర్య న్యూస్:** మండల పరిధిలో బుధవారం రోజు భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందజేసిన స్కూల్ బ్యాగులు స్కూల్ యూనిఫామ్ పుస్తకాలు బెల్టులో షూస్ స్కూల్ పిల్లలకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మరియు భూమా కుటుంబ అభిమానులు మరియు గోవింద రాజులు ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు సాధించి సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనీస్ ఖాన్, సిద్ధిక్, యునుస్, రఫీ, హరూన్, గిల్లి,రఫీ, ఫారుక్, ఖుదుస్ తదితరులు పాల్గొన్నారు.



### చిలుక వాహనం పై భక్తులను దర్శించిన...

## శ్రీ రామలింగేశ్వర స్వామి

**విడవలూరు జూన్ 18 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని రామతీర్థం గ్రామంలో వెలిచి ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారు చిలుక వాహనంపై భక్తులను దర్శించారు. స్వామివారికి కొమారి వేణుగోపాల్ మత్స్యకార యూత్ వారిచే పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు. రామతీర్థం పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవాలను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజించారు. అర్చకులు ప్రేరేపి శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసులు శర్మ లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలు గా కొమారి రాము వ్యవహరించారు.



## స్థానిక ఎన్నికల తెదేపా పరిశీలకునిగా రమేష్ నాయక్

**పామిడి జూన్ 18 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని నమ్మకంతోనే ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేస్తారు కష్టపడిన వారిని గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం మండల పరిధిలో ని పాలెంతండా గ్రామానికి చెందిన సహకార సంఘం సంస్థ డైరెక్టర్ రమేష్ నాయకుని పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి పార్టీ సంస్థా గత ఎన్నికల పరిశీలకునిగా రమేష్ నాయక్ ని ఎంపిక చేసింది. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాంకి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం పని చేస్తానని తెలియజేశారు.



### నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను కలిసిన

## ఎంపీ కేశినేని శివనాథ్

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్:** భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.



# నూతన తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

**తాళ్ళపూడి జూన్ 18 సూర్య న్యూస్ : :** నూతన తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ లక్ష్మి లావణ్య మాట్లాడుతూ తాళ్లపూడి మండల అభివృద్ధి, సంక్షేమం కొరకు నాతో పాటుగా మా సిబ్బంది కూడా ఎల్లప్పుడూ సామాన్యులకు అందుబాటులో ఉంటామని, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నది ప్రజలకి సేవ చెయ్యటానికని వారికి ఎప్పుడు ఏ సమస్య వచ్చిన మండల కార్యాలయాల్లో ఉన్న ప్రతి ఒక్కరు స్పందించి ప్రజా సమస్యల పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తారని ఆ సందర్భంలో రాజకీయ పార్టీ నేతలు కూడా మాకు పూర్తి సహాయ సహకారాలు అందించినప్పుడే మేము అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని తెలిపారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మేము మీకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని మన ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదాల పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నారని ప్రజా పథకాల అమలు విషయంలో చిన్న చిన్న ఇబ్బందులు వచ్చిన అవి సరి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరుకు ప్రతి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారని మండల టీడీపీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కూచిపూడి గణేష్, అనపర్తి ప్రసాద్, తాళ్లపూడి మండల టీడీపీ ఉపాధ్యక్షులు తిగిరిపల్లి కనకరత్నం, నామా నరేంద్ర, అన్నమరెడ్డి రమణ, దొండపూడి గాంధీ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.




### రైతుల ఆత్మగౌరవాన్ని కాలరాసిన

## కూటమి ప్రభుత్వం :విరూపాక్షి రెడ్డి

**వ్యవసాయ రంగాన్నికూటమి ప్రభుత్వంనిర్లక్ష్యం చేస్తోంది**

**నందవరం జూన్ 18 సూర్య న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి అన్నారు. బుధవారం నందవరం లో వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డినివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూరాష్ట్ర రైతాంగానికి గుండె చప్పుడిలా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతులను కఆదుకునేందుకు విశేష కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఎరువులు, విత్తనాలు, రైతు రిజిస్టర్ల ఆధారంగా అవసరమైన సేవలు, నిపుణుల సలహాలు, మార్కెట్ ధరల సమాచారం వంటి అన్ని వ్యవసాయ సంబంధిత సేవలను తమ గ్రామాల్లోనే అందించేలా ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు తొలిసారిగా సురక్షితమైన వ్యవసాయ వాతావరణం కల్పించామని గుర్తుచేశారు. 2024 ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయిన ఈ ప్రభుత్వం, ఏడాదిలోపు రైతు సంక్షేమంపై ఏ చారిత్రాత్మక నిర్ణయమూ తీసుకోలేదన్నరు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుల మేలు కొరకు ఒక్క కొత్త పథకం ప్రకటించకుండా, గత హయాంలో ఏర్పాటైన వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పని అయిందంటే, ఇది ప్రజాస్వామ్యానికి చేటు అన్నారు. ఈ రాష్ట్రానికి పునర్వైభవం రావాలంటే మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ,కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి , నిఖిల్ చక్రవర్తి, చాంద్ భాష, పేట శ్రీనివాస్ రెడ్డి, కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి,ఈశ్వర్‌రెడ్డి,వెంకట్రామిరెడ్డి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎంలు భద్రతకు పటిష్ట చర్యలు

**: జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**

**కాకినాడ బ్యూరో జూన్ 18సూర్య న్యూస్:** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ రెవిన్యూ, ఎన్నికలు అగ్ని మాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట రావు, జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి సుబ్బారావు కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి సాయిబాబా (తెదేపా) ఎస్ అప్పారావు (బీఎస్పీ) పీ కిషోర్ (కాంగ్రెస్) ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్ రమేష్ బాబు(భాజపా),ఎ సత్యనారాయణ (జనసేన), ఎంవీవీ రమణ (సీపీఎం) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రాఫ్ ఇన్సూరెన్స్ అందచేయండి మహాప్రభో..!

**హిందూపురం జూన్ 18సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం నాయనపల్లి గ్రామానికి చెందిన రైతు గోవిందరెడ్డి 2023,-2024 సంవత్సరం కు సంబందించిన సంవత్సరం క్రాప్ ఇన్సూరెన్సు 16000 మంజూరు అయినది అధికారుల నిర్లక్ష్యం వల్ల బ్యాంకు ఐ ఫ్ ఎస్ సి కోడ్ మిస్ మ్యాచ్ వల్ల నాకుక్రాఫ్ ఇన్సూరెన్స్ మొత్తం అందలేదుఅన్నారు. సంబంధిత అధికార్లను అడిగితే సరిచేసి పంపించాం అన్నారు,ఇప్పటికి అందలేదు, ఇప్పుడగితే గత ప్రభుత్వం లో సంభందించినది కావున రాలేదు మా చేతులలో ఏమి లేదు అని అంటున్నారు. గత ప్రభుత్వం క్రాఫ్ ఇన్సూరెన్స్ అందరికి అందినది కొంతమంది రైతులకు మాత్రం అందలేదని వ్యవసాయఅధికారులు తెలిపినారు అని బి జె పి మండల కిసానమోర్చా ప్రధాన కార్యదర్శి గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం కలుగచేసుకొని క్రాఫ్ ఇన్సూరెన్స్ అందచేయాలనీ కోరుతున్నారు. లేని పక్షం లో క్రాఫ్ ఇన్సూరెన్స్ రాని రైతుల ను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టుతాం అన్నారు.



### పులివెందుల నియోజకవర్గంలో

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వేంపల్లె జూన్ 18 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గం లో పలువురు వైకాపా నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి, చక్రాయపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి సమక్షంలో బుధవారం వైకాపా నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ కండువాలు వేసి తులసి రెడ్డి వారిని కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. చక్రాయపేట మండలం కల్లూరు పల్లి తండాకు చెందిన ఆంజనేయులు నాయక్, గంగారపు వాండ్ల పల్లె కు చెందిన జికే.రమణా రెడ్డి, బురుజు పల్లె కు చెందిన పెండెం నరేంద్ర, కొండప్పగారి పల్లె కు చెందిన ద్వారక నాథ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తులసిరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ప్రజలు, ప్రత్యేకించి రైతులు బాగుపడతారని, అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు వారు తెలిపారు.



### యోగ చేయడం వల్ల విద్యార్థులు

## చురుకు, అనందంగా ఉంటారు

**హిందూపురం జూన్ 18 సూర్య న్యూస్:** పట్టణంలోని ఉషోదయ బాలాజీ విద్యాలయ ఉన్నత పాఠశాలలో యోగా వారోత్సవాలలో భాగంగా విద్యార్థులచే యోగాసనాలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ యోగాసనాలు అభ్యసనం చేయించి విద్యార్థులచే శిక్షణ నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు యోగా అభ్యసనం చేయడం వలన విద్యార్థులు విద్యలో చురుకుదనం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. యోగాసనాలను ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో దైనందిక కార్య క్రమంగా చేస్తూ పోవాలన్నారు. యోగాసనాలతో విద్యార్థులలో చురుకుదనం విద్య పట్ల ఆసక్తి మక్కువ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో. అరుణకుమారి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### కులాంతర వివాహానికి ఇంటర్నేషనల్...

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ భద్రత ఇస్తుంది:లాయర్ సుమలత

**ధర్మవరం జూన్ 18 సూర్య న్యూస్:** కులాంతర వివాహానికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ భద్రత ఇస్తుందని, అదేవిధంగా చట్ట ప్రకారం ఈ జంటకు భద్రత తో పాటు వారి హక్కులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ లాయర్ సుమలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా తాడిపత్రి కు చెందిన టి. కళ్యాణి, తదుపరి జే. శివప్రసాద్ అను అబ్బాయిని ప్రేమించి కులాంతర వివాహమును కర్నూలు జిల్లా కొమ్మ చెరువు గ్రామములోని ఆంజనేయ స్వామి దేవాలయములో మా ఇష్టపూర్వకంగా కులాంతర వివాహం చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. మాకు మా తల్లిదండ్రుల నుంచి హాని ఉంది అని తెలిపారు. దీంతోపాటు అనంతపురం జిల్లా ఎస్పీ తో పాటు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారు మాకు రక్షణ కల్పించాలని వారు కోరడం జరిగిందన్నారు. కళ్యాణి భర్త శివప్రసాద్ కుటుంబాన్ని, నా భర్త స్నేహితులందరినీ గత పది రోజులుగా తాడిపత్రి సీఐ అనేక ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఎస్పీ, మానవ హక్కుల చట్టం సంఘాలు ప్రజా సంఘాలు మాకు మద్దతు తెలపాలని వారు కోరడం జరిగిందన్నారు. ఒకవేళ మాకు న్యాయం జరగకపోతే కళ్యాణి, శివ ప్రసాద్ అను మేము కలసి ఆత్మహత్య చేసుకుంటామని వారు స్పష్టం చేయడం జరిగిందన్నారు. దీనికి బాధ్యులు మా కుటుంబ సభ్యులే అని కూడా తెలపడం జరిగిందన్నారు. ఈ విషయమై లాయర్ గా తాను ఎస్పీ, తాడిపత్రి సిఐతో చర్చించి కులాంతర వివాహం చేసుకున్న జంటకు న్యాయం జరిగేటట్లు చూడటం జరుగుతుందని తెలిపారు.



## హెచ్చేల్సీ మరమ్మత్తు పనులు
# నెలాఖరులోగా పూర్తి చేయాలి

**హెచ్చేల్సీ అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్ కాలవ**

**రాయదుర్గం జూన్ 18 సూర్య న్యూస్:** హెచ్చేల్సీ మరమ్మత్తు పనులు వేగవంతంచేసి నీటి విడుదల ముందే పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఆయన హెచ్చేల్సీ అధికారులతో సమీక్షించారు. ఋుతు పవనాల ప్రభావంతో తుంగభద్ర ప్రాజెక్టుకు ముందే నీరు చేరుతున్నందున జూలై మొదటి వారంలోనే కాలువలకు నీటి విడుదలకు యంత్రాంగం సన్నద్ధమవుతోందన్నారు. ప్రధాన కాలువ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అండర్ టన్నెల్, బ్రిడ్జి, లైనింగ్ పనుల పురోగతిపై ఆరాతీశారు. పనులు ఆలస్యమైతే నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈసారి ముందే నీటిని విడుదల చేయటానికి వీలుగా పనుల్లో వేగం పెంచాలన్నారు. అవసరమైతే విద్యుత్ కాంతితో రాత్రింబవళ్ళు పని కొనసాగించాలని సూచించారు. అందుకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది, కూలీల సంఖ్యను పెంచుకోవాలన్నారు. నీటి విడుదలకు సమయం దగ్గర పడుతున్నందున అలసత్వం మంచిది కాదన్నారు. పనులు వేగం పెంచాలనే తన క్షేత్ర స్థాయి పర్యటనలో ఇది వరకే సూచించానన్నారు. వైకాపా పాలనలో కాలువ మరమ్మత్తు పనులు జరక్కపోవడంతో పదేపదే గండ్లుపడి పొలాలకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అలాంటి పరిస్థితి పునరావృత్తం కాకూడదన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.35కోట్లు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయవద్దని ఆయన హెచ్చరించారు. సమావేశంలో హెచ్చేల్సీ లోక్ డివిజన్ ఈఈ పార్థసారథి, హెచ్చెల్సీ డీ.ఈ. దివాకర రెడ్డి, జేఈ అల్తాఫ్ లు పాల్గొన్నారు.



## కమనీయం శ్రీ వెంగమాంబ కళ్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**ఉదయగిరి జూన్ 18సూర్య న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాల అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు పసుపు కుంకుమ కార్యక్రమం తదుపరి అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగ కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయ గిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయాన్నే అమ్మవారికి గురవయ్య నాయుడు దంపతులకు అభిషేక కార్యక్రమాలు జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేదికపై అధిష్టింప చేశారు. వేద పండితులు అమ్మవారి కళ్యాణాన్ని శాస్త్ర విధిగా జరిపించారు. ముందుగా అమ్మవారి చరిత్రను వివరిస్తూ భక్తులకు తెలిపారు.అనంతరం అమ్మవారి కళ్యాణ తంతును శాస్త్రవిధిగా వేదమంత్రాలతో నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైనది గుణజీర ధారణ గావించారు. తదుపరి మాంగళ్యధారణ గావించారు. మాంగల్యాన్ని భక్తులందరికీ దర్శించే విధంగా దర్శన భాగ్యం కలిగించారు. కళ్యాణంలో చివరిగా ముత్యాల తలంబ్రాలను పోశారు. భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని కనులారా దర్శించి మానసిక ఆనందాన్ని పొందారు. అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో ఉషశ్రీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కావలి డిఎస్పి పి శ్రీధర్, కలిగిరి సి ఐ వెంకటనారాయణ ఇతర మండలాల ఎస్సైలు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు కుమార్తె ఎం దీపా వెంకట్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కాకర్ల వెంకట్, మల్లంపాటి గురవయ్య నాయుడు, మాలేపాటి చైతన్య, ఉండేలా గురవారెడ్డి, దామా మహేష్, పేలపూడి వెంకటరత్నం, ఎల్ సి రమణారెడ్డి, శ్రీ కుర్తి రవీంద్రబాబు, చంద్ర మధుసూదన్ రావు, గణపం సుదర్శన్ రెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు, మధుమోహన్ రెడ్డి సోదరులు, మల్లికార్జున, గూడ నరసారెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, బొల్లినేని రామారావు, ఆలయ పాలకమండలి చైర్మన్లు, తుమ్మల సురేష్ బాబు, పచ్చవ కరుణాకర్, పచ్చవ వెంకటేశ్వర్లు, పచ్చవ వెంగయ్య, వేమూరి ముసలయ్య మరియు ఇతర సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



## పేరుకే సచివాలయం
# సమయపాలన ఏదీ...!

**నందికొట్కూరు జూన్ 18 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కొణిదెల గ్రామం లోని 2వ సచివాలయ ఉద్యోగులు బుధవారం ఉదయం 10 గంటల 40నిమిషాలు దాటినా




గేటు తాళాలు తీయకపోవడంతో గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఉద్యోగులు రాకపోవటంతో పనులపై వచ్చిన గ్రామ ప్రజలు వెను దిరిగి వెళ్ళిపోయారు గత ప్రభుత్వంలో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా విధులు నిర్వహించారు. ప్రభుత్వం మారినా గ్రామ సచివాలయాల ఉద్యోగుల పని తీరు ఏమాత్రం మారటం లేదని గ్రామా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశాన్ని సచివాలయ సిబ్బంది పక్కదారి పట్టిస్తున్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కచ్చితంగా సమయపాలన పాటించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా.. కానీ క్రింది స్థాయి సిబ్బంది ఏమాత్రం సమయ పాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.సచివాలయంలో దీన్ని బట్టి చూస్తే విధుల నిర్వహణలో సిబ్బంది చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థం అవుతోంది. సచివాలయ ఉన్నతాధికారుల లోపంతో సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

**జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవచ్చు:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








**నంద్యాల/అహోబిలం జూన్ 18 సూర్య న్యూస్:** ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొ న్నారు. బుధవారం అహోబిలం పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన 2025 యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మన దేశంలో పుట్టిన యోగాను175 దేశాల్లో అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రాచుర్యం వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజులపాటు యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహలు, అహోబిలంలలో నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం రోజు పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని టేక్కే మార్కెట్ యార్డులో 5200 మంది ప్రభుత్వ ఉద్యోగులందరిచే థిమాటిక్ యోగాను కూడా విజయవంతంగా పూర్తి చేసామన్నారు.ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్న నేపథ్యంలో... జిల్లాలో 7.60 లక్షల మంది యోగా దినోత్సవంలో పాల్గొనడా నికి యోగాంధ్ర యాప్‌లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన వ్యక్తులు గ్రామ, వార్డు సచివాలయ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన 5 వేల ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 5 వేల మంది యోగ శిక్షకులను తయారుచేసి వారి ద్వారా యోగాసనాలు నేర్పించడం జరుగుతోందన్నారు. మానవ దైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని పూర్తి స్థాయిలో అధిగమించేందుకు యోగ ద్వారానే సాధ్యమై మాసనిక ధైర్యం సమకూరే అవకాశం ఉంటుందన్నారు. యోగా పోటీలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించిన బనగానపల్లె టీం వారు చేసిన యోగ స్కిట్ కు బహుమతి రావడంతో పాటు యోగ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోకు ప్రథమ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున యోగ శిక్షణ ఇచ్చిన పతంజలి, రామకృష్ణ మిషన్, నేచర్ గురువులు చక్కగా యోగాలో శిక్షణ ఇచ్చిన యోగ గురువులకు, కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకున్న వ్యక్తులందరూ ఈ నెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని జెసి సూచించారు. అహోబిలంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బందికి అధికారులకు జెసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు యోగా చైతన్యమండలి గురువు దామోదర్ కుమార్ రెడ్డి, వారి బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్ర మంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు.కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి,భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం సీఈఓ సౌందర్య రాజన్, ఆలయ ప్రధాన పూజారి రమేష్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

**ఘనంగా ప్రారంభమైన శ్రీ రాజయోగానంద స్వామి**
# ఆరాధనా మహోత్సవాలు

**ఆస్పరి జూన్ 18సూర్య న్యూస్:** ఆత్మసాక్షాత్కారానికి తపస్సే సాధనమని, బ్రహ్మ జిజ్ఞాసయే మోక్షానికి కారణమని చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శ్రీ శివ రామానందాశ్రమ



పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానందగిరి స్వామీజీ అన్నారు. ఆస్పరి మండలం, జోహరాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రాజయోగానంద స్వామి వారి 43వ ఆరాధనా




మహోత్సవాల్లో భాగంగా మూడు రోజుల వేదాంత సభలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాలకు అనేక జిల్లాల నుండి వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు పాల్గొని అనుగ్రహ భాషను చేశారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు శ్రీ కరి బసవ రాజేంద్ర మహాస్వామి వారు, మహానంది శ్రీ శంకరనంద స్వామి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ నిత్యానంద భారతి స్వామి, మడకశిర రాధాకృష్ణ గీతా ఆశ్రమం నిర్వాహకులు శ్రీ శివానంద స్వామి, రాయదుర్గం శ్రీ రాజ విద్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి, విశాఖపట్నం అనాదీశ్వరాశ్రమం నిర్వాహకురాలు స్వామిని శివానంద మాతాజీ మొదటిరోజు బ్రహ్మసూత్రాలపై విశిష్ట ప్రవచనం అందించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గోపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీనివాసాచార్యులు, వివిధ ప్రాంతాల నుండి ఆశ్రమ శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**మిర్యాలగూడ జూన్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని ఎన్ రిచ్ బి.ఈ.డి ప్రైవేట్ కాలేజీ అధ్యాపకులు పుట్ట వీరు ఇటీవల కాలంలో అనారోగ్యం చేత మరణించడం జరిగింది. కుటుంబ పెద్ద దిక్కు ను కోల్పోవడం చేత వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి భారంగా మారింది.అది తెలుసుకున్న తోటి అధ్యాపకులు 22-24 బ్యాచ్ విద్యార్థులు కలిసి పిల్లల చదువు కోసం 65000 రూపాయలు ఆర్థిక చిరు సహాయం నల్గొండ లోని వారి నివాసం లో అందించారు.వారి కుటుంబానికి ధైరంచెబుతూ భవిష్యత్తు లో కూడ అండగా ఉంటాం అని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కాలేజి ప్రిన్సిపాల్ డా.కడారి ప్రవీణ్ కుమార్,తోటకూర పెద్ది రాజు,గొల్లపూడి బలత రాజు, ఆర్కపల్లి సత్య నారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫారం పుస్తకాలు పంపిణీ


**హిందూపురంజూన్ 18సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని ధర్మపురం దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మున్సిపల్ స్కూల్ మరియు పి కె ఎస్ ఆర్ ఓరియంటల్ హై స్కూల్ నందు మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారమ్, పుస్తకాలు, బెల్ట్ మరియు బూట్లు కిట్ ను మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను కూడా అలవర్చుకోవడం చాలా ముఖ్యమని, క్రమశిక్షణ అనేది విద్యార్థి జీవితంలో విజయానికి పునాది వంటిది. ఇది మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి, సమయాన్ని నిర్వహించడానికి, లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, సూర్య నారాయణ, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, విద్యా కమిటీ చైర్మెన్లు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# జగ్గంపేట మార్కెట్ కమిటీ యువ డైరెక్టర్ రామ్ దీప్ అభినందనల వెల్లువ







**జగ్గంపేట జూన్ 18సూర్య న్యూస్:**
జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన గండేపల్లి మండలం సుబ్బయ్య పేట గ్రామానికి చెందిన గండేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సింగలూరు రామదీప్ కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని హితబోధ చేశారు. కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు మరియు జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని విధాల రైతులకు సహాయం చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సలహా ఇచ్చారు. అలాగే గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు గండేపల్లి ఎస్ ఐ శివ నాగబాబు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రామ్ దీప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ అవకాశం ఇచ్చినందుకు ఆనందిస్తున్నానని ముఖ్యంగా ఎంతోమంది సీనియర్ నాయకులు ఉండగా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు తనకృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని మరియు జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తనకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటానని అలాగే రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చిన చైర్మన్ వైస్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని ఈ డైరెక్టర్ పదవికి ఏ చెడ్డ పేరు రాకుండా నడుచుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం పెద్దాడ వెంకన్న దొర, బదిరెడ్డి బాబి, రామకృష్ణ చౌదరి, జాస్తి వసంత, అడబాల ఆంజనేయులు, సూరంపాలెం బాలు, అక్కిరెడ్డి శ్రీను, గొల్లవిల్లి శ్రీను, తరారి బాబురావు, బలిరెడ్డి గంగరాజు బోండా శ్రీనుబాబు, గొల్లవిలి అప్పలరాజు, రామిరెడ్డి, గ్రంధి సుబ్రహ్మణ్యం, కుక్కల సురేష్, నాలం ఎంకన్న, సద్గురు మూర్తి, పళ్ళ ప్రసాదు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసిత భారత్ అమృతకాల...
# సంకల్ప సభ

**మోడీ 11 ఏళ్ల సుపరిపాలనకు గుర్తుగా వెలిచేరులో విస్తృత స్థాయిలో కార్యక్రమం**

**కోనసీమ /ఆత్రేయపురం జూన్ 18 సూర్య న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామీణ ప్రాంతమైన ఆత్రేయపురం మండలంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర




ప్రభుత్వం 11 ఏళ్ల సుదీర్ఘ పరిపాలనను పురస్కరించుకొని మంగళవారం "వికసిత భారత్ అమృత కాల సంకల్ప సభ" పేరుతో ఓ విస్తృతస్థాయి కార్యక్రమం నిర్వహించారు. వెలిచేరు గ్రామంలో ధూళిపాళ్ల కామేశ్వర శాస్త్రి స్వగృహంలో ఈ సభ జరిగింది. బీజేపీ మండలాధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, వికసిత భారత్ మండల కన్వీనర్ మోకా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మోకా వెంకట సుబ్బారావు, ఎస్. సాదిక్ లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత పదకొండేళ్లలో సామాన్య ప్రజల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చిందని వివరించారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కోట్లాది మందికి ఉచిత బియ్యం, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం, సురక్ష బీమా యోజన ద్వారా భద్రతా బీమా, అలాగే పీఎం స్వనిధి ద్వారా చిన్న వ్యాపారులకు రుణ సౌకర్యం కల్పించడం వంటివి కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా వందలాది స్కీముల అమలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. యువత ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చి, వారి చేతిలో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార అవకాశాలు అందుబాటు లోకి తేవడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వామ్యంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నేత పాలూరి సత్యానందం మాట్లాడుతూ. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు జాతిని 2047 నాటికి ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చే దిశగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇవి కేవలం సంక్షేమ పథకాలు కాకుండా దేశ పునర్నిర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. 'ఈ పథకాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన పొందాలి. వీటిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలి. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న శ్రమను ప్రజలు గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, యువమోర్చా అధికార ప్రతినిధి పాలురి జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కో కన్వీనర్ జీ. రాంబాబు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తాడల సుబ్రహ్మణ్యం, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు, మండల కార్యదర్శి తణుకు కొండలరావు, పడాల నాగేశ్వరరావు, రామరాజు, దాకోజు సత్యనారాయణ, జిల్లా బిల్డింగ్ వర్కర్స్ సెల్ కన్వీనర్ చిట్టినీడి రంగసాయి తదితరులు పాల్గొన్నారు. అనేకమంది లబ్ధిదారులు, రైతులు, కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై కేంద్ర పథకాల ద్వారా తమకు లభించిన మేలు గురించి తమ అనుభవాలను పంచుకున్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్
# దొంగ దీక్షలు-నిరసనలు

**కోట్లలో అభివృద్ధి పనులు జరుతుంటే నిద్రపోతున్నారా...?...మండల అధ్యక్షులు పీరినాకి నవీన్**

**మణుగూరు జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక తమ ఉనికి కాపాడుకోవడం కోసం దొంగ ధర్నాలు, నిరసనలు



చేయడం సిగ్గుచేటుని మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ బుధవారం ప్రకటనలో విమర్శించారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీలలో మునుపెన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తుంటే మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పట్టణం వరద ముంపుకు గురి కాకూడదని ప్రధాన ఉద్దేశంతో కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజుల వాగులపై ప్రణాళికలను రూపొందించి కోట్ల రూపాయలను వెచ్చించి పూడిక తీత పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్నటువంటి ప్రజానాయకుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లని కొనియాడారు. గత మీ పాలనలో మణుగూరు మండలాన్ని అంధకారంలోకి నెట్టి దోచుకోవడం దాచుకోవడం సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధిపై శ్రద్ధ పెట్టని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఈరోజు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులతో పలుమార్లు రివ్యూలు ఏర్పాటు చేసి అభివృద్ధికి సంబంధించిన పనులను కాంట్రాక్టర్లను ప్రోత్సహించి పనులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ మండల అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్న ప్రజా నాయకుడు, ప్రజా ప్రభుత్వం పైన కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం పైన నిందలు వేస్తూ దొంగ నిరసనలకు పునుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## జామ పంటను పరిశీలించిన అధికారులు

**సీతారామపురం జూన్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని పబ్బులేటి పల్లి,మారం రెడ్డి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.



చెన్నారెడ్డి నిర్వహించారు. మారం రెడ్డి పల్లి లో సాగులో ఉన్న జామ తోటను పరిశీలించి పేను బంక ఉన్నట్లుగా గుర్తించారు. పేను బంక నివారణకు లీటరు నీటికి 1.5 గ్రాములు ఆసిపేట్ పిచికారి చేయాలని సూచించారు. యూరియా, భాస్వరం, పొటాష్ ఎరువులను మొక్క మొదల్లకు కొంచెం దూరంలో వేయాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు, జనుములు, జిలుగలు సాగుచేసి పూతదశలో భూమిలో కలియదున్నుట వలన భూమికి కావలసిన సేంద్రియ పదార్థం అందుతుందని, మిత్ర పురుగులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ చిరంజీవి, ఏఈఓ సుధీర్ కుమార్, వీఏఏలు లక్ష్మీనారాయణ, కవిత రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**నందికొట్కూరు జూన్ 18 సూర్య న్యూస్:** పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ వినోద్ మిశ్రా భవన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కాటేపోవు స్వామన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ. పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు గృహాలకు ఐదు లక్షల మంజూరు చేస్తామని ఎన్నికల ముందర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుహామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇల్లు లేని నిరుపేదలు పట్టణాల్లో ఆద్దెలు కట్టుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఒకే కుటుంబంలో ఐదు కుటుంబాలు ఉన్నాయని గత ప్రభుత్వంలో సెంటు సెంటున్నరు ఇవ్వడం వలన చాలామంది కట్టుకోలేదన్నారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి స్థలంతో పాటు గృహానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నిబంధనలతో సంబంధం లేకుండా రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఒంటరి మహిళలకు వితంతువులకు



వృద్ధులకు వికలాంగులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు నేటికీ చాలామందికి ఒంటరి మహిళలకు భర్త చనిపోయిన వాళ్లకు వృద్ధులకు వికలాంగులకు ఆన్లైన్ సచివాలయాల్లో అనేకమంది అర్జీలు పెట్టుకున్న కొత్తగా అర్జీలు పెట్టుకునే వారికి సైటు లేకపోవడంతో అవకాశం లేదన్నారు వీటికి తోడు 50 సంవత్సరాలకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మహిళలకు కుటుంబ ఆర్థిక సహాయం ఒక్కొక్కరికి నెలకు 1500 రూపాయలు జమ చేస్తా చేస్తామని హామీని ఇవ్వడం జరిగిందన్నారు ఈ హామీల పరిష్కారం కోసం సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ప్రజాసంఘాలు పట్టణంలోని వార్డుల్లో లబ్ధిదారుల దగ్గర తిరిగి అన్ని రూపంలో సోమవారం నాడు ప్రజా గ్రీవెన్స్ లో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు మీ ధర్నా అనంతరం తాసిల్దారు కి అర్జీలు ఇవ్వడం జరుగుతుందన్నారు అందువలన ఇల్లులేని నిరుపేదలు పింఛన్ రాని లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ అర్జీ రూపంలో తాసిల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు వి సుధాకర్, సోమన్న, ఎస్.బి బి లక్ష్మీదేవి, ముర్తుజాబి, సెంచమ్మ, నాగమణి, శివకుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పనిగంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ
# 20న ఆందోళన

**నందికొట్కూరు జూన్ 18 సూర్య న్యూస్:** అనేక ప్రాణ త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 10గంటలకు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం




నిర్ణయం తీసుకోవడన్ని వ్యతిరేకిస్తూ పని గంటలు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వ అనాగరిక చర్యను ఖండిస్తూ,ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రతిఘటన తప్ప దని, జులై 20న రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాన్ని నంద్యాలలో జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు.. బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాదు, పట్టణ అధ్యక్షులు భుమన శ్రీనివాసులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు బండి శ్రీను, వెంకటేశ్వర్లు, చౌదరి శ్రీను దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో కూడా రాణించాలి:ఎమ్మెల్యే తాతయ్య


**జగ్గయ్యపేట జూన్18 సూర్య న్యూస్:** యువత చదువుతోబాటు క్రీడల్లో కూడా రాణించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం గోపాల్ (తాతయ్య) అన్నారు.విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15, 16వ తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఓపెన్ కేటగిరి 63 కేజీల విభాగంలో జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారు బంగారుపేటకు చెందిన ముద్ద కొండమ్మ, శ్రీనివాసరావు దంపతుల కుమార్తె తిరుపతమ్మ మొదటి స్థానం గోల్డ్ మెడల్ ను సాధించింది. ఈ సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట



పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే ఆమెకు మెడల్ వేసి, సర్టిఫికెట్స్ అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ విజేత తిరుపతమ్మ మన నియోజకవర్గానికి గర్వ కారణమని అన్నారు.యువత విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అహర్నిశలు కష్టపడి ఆత్మవిశ్వాసంతో సాధించిన ఈ విజయం ప్రతి యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.క్రీడలలో విజయం సాధించడం అంటే కేవలం బలాన్ని మాత్రమే ప్రదర్శించడం కాదు,మనోధైర్యాన్ని, పట్టుదలని, క్రమశిక్షణ చూపించడమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ,మల్లెల కొండయ్య, దేవరశెట్టి నాగరాజు,గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**జగ్గయ్యపేట జూన్18 సూర్య న్యూస్ :** నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద రామాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర ఆధ్వర్యంలో హ్యూమన్ కేర్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బుధవారం సామినేని ఉదయభాను ప్రారంభించారు ఇలాంటి అవకాశాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ



చైర్మన్ తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం,సామినేని రాము ,కె కొటీశ్వరావు,కోమవరపు భాను,కనపర్తి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం
# విజయవంతం చేయండి

**హిందూపురం జూన్ 18సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల విద్యా కార్యాలయం నందు జరిగినది.సమావేశంలో ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మండల విద్యాధికారులు నాగరాజు, కుళ్ళాయప్పలు మాట్లాడుచు యోగాంధ్ర, తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం వంటి వాటిపై పలు సూచనలు ఇచ్చి, అంతర్జాతీయ యోగా దినోత్సవంకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆదేశించారు. మండలంలో క్రొత్తగా తిలక్ నగర్ మరియు మైదుగోళం లలో రెండు ఉన్నత పాఠశాలలు





మరియు13 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం**


**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 18సూర్య న్యూస్ :** జిల్లా లోని కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమంలోభాగంగా జిల్లా అధికార



యంత్రాంగం, కలెక్టర్ లక్ష్మీ షా, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, వేల్పుల సునీత గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి వ్యవసాయ ఉపకరణ యంత్రాలను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జిల్లా కార్యక్రమం కంచికచర్లలో జరగటం కలెక్టర్ విచ్చేయడం చాలాసంతోషంగత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. కూటమి ప్రభుత్వం రాగానే సంవత్సర కాలంలోనే అన్ని వ్యవస్థలను ఒక తాటిపై తీసుకు వస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు రాష్ట్రవ్యాప్తంగా మహిళా మణులు తల్లికి వందనం నగదు తల్లుల ఖాతాకు జమ కావడంతో చాలా సంతోషంగా ఉన్నారు. చెప్పిన హామీను నెరవేర్చినందుకు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు, బుధవారం నుంచి వ్యవసాయ యంత్రాంగాలు సబ్సిడీలు మరల పునరుద్ధరించడంతో రైతన్నలు కూడా సంతోషంగా ఉండబోతున్నారు. సూపర్ సిక్స్ హామీల లో భాగంగా ఈ నెల చివరిలోపు రైతు భరోసా కూడా నెరవేరనుంది.నందిగామలో 67 లక్షల రూపాయల విలువ కలిగిన 126 పరికరాలను 38 లక్షల రూపాయల సబ్సిడీతో రైతన్నలకు అందజేయడం జరిగినది. ఇందులో రోటవేటర్స్,కల్టివేటర్స్ ఆధునిక వ్యవసాయం చేయడానికి అధునాతనంగా డ్రోన్స్ అందజేయడం జరిగినది. దీని ద్వారా స్ప్రే చేసే విధానం దృశ్య రూపంలో రైతన్నలకు చూపించడం జరిగినది. రానున్న రోజులలో వ్యవసాయ క్షేత్రంలో అధునాతన మార్పులు జరిగి అతి తక్కువ సమయంలో ఎక్కువ లబ్ధి చేకూరే విధంగా రైతన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం చేసే ప్రణాళికలు ఉండబోతున్నాయి దీని ద్వారా రైతన్నలకు లబ్ధి చేకూరానున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# వీఆర్వో సారు మా సచివాలయం రండి

**దేవనకొండ జూన్ 18 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని తెర్నేకల్ విఆర్ఓ కొరకు గ్రామ ప్రజలంతా సచివాలయం చుట్టూ తిరుగుతున్న విఆర్ఓ అందుబాటు లేకపోవడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తాసిల్దార్ వారు చొరవ తీసుకుని వీఆర్వో ను సచివాలయానికి పంపించాలని గ్రామ సిపిఎం నాయకులు గాజుల శ్రీనివాసులు రవీంద్ర లు కోరారు.గత పది రోజులుగా రెవెన్యూ సమస్యలు మరియు ధ్రువీకరణ పత్రాల కొరకు సచివాలయం చుట్టూ గ్రామ ప్రజలు తిరుగుతున్న వీఆర్వో అందుబాటులోకి రావడం లేదని ఫోన్ చేస్తే ఇప్పుడు అప్పుడు వస్తున్నానని చెప్తాడని గ్రామంలో వ్యవసాయ సీజన్ మరియు పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు మరియు రెవెన్యూ సేవల కొరకు సచివాలయం చుట్టూ తిరుగుతున్న వీఆర్వో అందుబాటులోకి రావడం లేదని వారు పేర్కొన్నారు సదరు విషయాన్ని



తాసిల్దార్ దృష్టికి ఫోన్ ద్వారా తెలియజేశామని తెలిపారు సచివాలయ కార్యదర్శి నీ రెవెన్యూ అధికారి గురించి అడగగా కార్యదర్శి కూడా కూడా వీఆర్వో వస్తున్నాడు అని చెప్తున్నాడు కానీ వీఆర్వో అందుబాటులోకి రావడం లేదని విధులు పట్ల నిర్లక్ష్యం చేసే వారిపై ఉన్నతాధికారులు స్పందించాలని వారూ డిమాండ్ చేశారు ప్రజల అవసరాలు నిమిత్తం అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని అయితే చాలామంది సచివాలయాలకు లేటుగా రావడం అదేవిధంగా మండల కేంద్రానికే పరిమితం కావడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేయబడ్డ సచివాలయ వ్యవస్థకు అర్థం లేకుండా పోతుందని వారు పోయారు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలకు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని వారి విజ్ఞప్తి చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఇంటింటా యోగా కార్యక్రమం

**రాయదుర్గం జూన్ 18 సూర్య న్యూస్:** పట్టణంలో కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మైక్రో బయాలజీ శాఖ"సూక్ష్మ జీవశాస్త్రం"మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైక్రోబయాలజీ విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి యోగ ఆసనాల ఆవశ్యకతను తెలియజేసే విధంగా యోగ ఆసనాలతో కూడిన పోస్టర్స్ ని తయారుచేసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలసి 74-ఉడేగోళం గ్రామం నందు ఇంటింటికి వెళ్లి యోగా వల్ల కలిగే లాభాలను తెలియజేసి నారు. ప్రతి ఒక్కరు కనీసం 15 నిమిషాలు యోగా కోసం కేటాయించాలని తద్వారా తమఆరోగ్యాన్నిమెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా" కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విభిన్నంగా ఆలోచించి యోగా పై పోస్టర్స్ ను ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ అధ్యాపకుడు గోవర్ధన్, యోగాంధ్ర కళాశాల నోడల్ ఆఫీసర్ కోదండరాములు, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, కామర్స్ అధ్యాపకుడు పాండురంగ పాల్గొన్నారు.







## 32మందికి27,58,889 రూపాయల...
# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**జగ్గంపేట జూన్18సూర్య న్యూస్:** పట్టణంలోని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల సంబంధించిన 32 మందికి 27,58,889 సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సిఫార్సుతో వీరందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నియోజకవర్గం అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, ఉంగరాల రాము, పాండ్రంగి రాంబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, నీలం శ్రీను, కంచుమర్తి రాఘవ, కురుకూరి వీర వెంకట చౌదరి, యిడుదల అర్జున్ రావు, కందుల జమ్మి, కందుల శివ గోవిందు, చిట్యాల బాబ్జి, పీలా మహేష్, తేలగ రెడ్డి భద్రరావు, చింతపల్లి భద్ర రావు, దొమ్మ శ్రీను, బాదంపూడి ప్రకాష్ రావు, కాకిలేటి రాయుడు, కంద సత్యానంద, పల్లపు సుబ్బారావు, కోట సూరిబాబు, కందుల భద్రరావు, కట్టు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యకు..
# పరిష్కారం చూపండి

**కేంద్ర కమిటీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**

**సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**




**ఏలూరు జూన్ 18 సూర్య న్యూస్:** దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

## డిపి నెంబర్ 68 కు ఎడమవైపున ప్రజల సౌకర్యార్థం 15 అడుగుల వెడల్పుతో
# మెట్లు ఏర్పాటు చేయాలి

**- ఎండి.హళ్ళి.సర్పంచ్ సుధాకర్**

**హొళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ఎండి హళ్లి గ్రామ పరిధిలో ఎల్ ఎల్ సి కెనాల్ మరమ్మతు పనులు జరుగుతుండగా గ్రామ సర్పంచ్ జీకే సుధాకర్ ఆ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 68 నందు చేస్తున్నటువంటి సీసీ పనులతో డిపి దగ్గరికి వెళ్లే రైతులకు మరియు గ్రామ ప్రజలకు ఇబ్బంది ఉందని అక్కడ డిపి నెంబర్ 68 కు ఎడమవైపున ప్రజల సౌకర్యార్థం 15 అడుగుల వెడల్పుతో మెట్లు ఏర్పాటు చేయాలని ఎల్ఎల్సీ టీబి బోర్డు అధికారులను ఆయన కోరారు. ఇందుకు స్పందించిన ఎల్ఎల్సీ టీబీ బోర్డ్ ఏఈ దేవేంద్రప్ప... గ్రామ ప్రజల సౌకర్యార్థం మెట్లు ఏర్పాటుకు తమ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు కురువ నాగరాజు,నీటి సహకార సంఘం సభ్యులు టి.చంద్రన్న, కురువ శరణప్ప, గొల్ల ఆంజనేయులు, వడ్డే లక్ష్మణస్వామి,గోవిందరెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.



## పులివెందుల పట్టణంలో....
# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ..!

**వివరణ కోరిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుని పై తొడ కొట్టిన ఎంఈఓ-2... లక్షలు తీసుకున్నాం ఏం చేసుకుంటావో చేసుకో అన్న ఎంఈఓ-1**

**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై నిలదీసిన ఏఐఎస్ఎ కడప జిల్లా అధ్యక్షుడు దినేష్**

**పులివెందుల టౌన్ జూన్ 18సూర్య న్యూస్:** పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆరోపణలపై వివరణ కోరేందుకు వెళ్లిన ఏఐఎస్ఎ అధ్యక్షునిపై తొడ కట్టి సవాల్ విసిరిన ఎంఈఓ -2. పులివెందుల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడం జగమెరిగిన సత్యమే. వీటిపై శాఖా పరమైన చర్యలు చేపట్టవలసిన మండల విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పై పలు ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారాన్ని మోపుతున్న విషయం పై ఎంఈఓ వివరణ కోరడానికి వచ్చిన ఒక ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షునిపై ఎంఈఓ-2 దురుసుగా ప్రవర్తించడంతో అక్కడ ఉన్న స్థానికులు అవాక్కయ్యారు. ఇకపోతే ఎంఈఓ-1 నేనేం తక్కువ అన్నట్లు మీడియా ప్రతినిధుల ఎదుటే మేము లంచాలు తీసుకుంటున్నాం ఏం చేసుకుంటారో చేసుకోమంటూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వడం కొసమెరుపు. ఏఐఎస్ఎ అధ్యక్షుడు దినేష్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూళ్లను నడుపుతున్నారని అది కాక అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులు నడ్డి విరుస్తున్నారని కనీసం పాఠశాలకు సరైన క్రీడా మైదానాలు లేవని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు నివారణ చర్యలు తీసుకునేందుకు సరైన సామాగ్రి గాని ఈ స్కూళ్లలో మచ్చుకైనా కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా స్కూళ్లలో హాస్టళ్లు నిర్వహిస్తున్నారని వీటిపై ఎంఈఓ గారి వివరణ కోరెందుకు వెళ్లిన తనపై దురుసు ప్రవర్తించారని ఈ నిర్లక్ష్యపు ధోరణిపై రేపు ఎంఈఓ ఆఫీస్ వద్ద నిరసన చేపడుతామని ఆయన పేర్కొన్నారు.



## పార్టీ అభివృద్ధి కోసం...
# కష్టపడే వారికి పదవులు

**పార్టీ ఆదేశాలను కచ్చితంగా పాటించాలి : కర్నూలు అబ్జర్వర్ మీనాక్షి నాయుడు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 18 సూర్య న్యూస్ :** పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీ నుండి పదవులు లభిస్తాయని కర్నూల్ ఎన్నికల (అబ్జర్వర్ )మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని మౌర్య ఇన్ హోటల్లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి, మంత్రి టీజీ భరత్ పర్సనల్ పీఏతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో నగర వార్డు కమిటీ సభ్యులను, బూత్ కమిటీ సభ్యులను, సంస్థాగత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులను వార్డులకు ఈకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. సందర్భంగా అబ్జర్వర్ మీనాక్షి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి న్యాయం చేస్తాడన్నారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడన్నారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను దృష్టిలో పెట్టకుండా, పార్టీ కోసం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ఎవరో వృధా కారన్నారు. ఖచ్చితమైన గుర్తింపు ప్రయోజనం అంటూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ అబ్జర్వర్,శ్రీనివాసమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు ఏరూరు మిరపకాయల చంద్ర, భాస్కర్, రామంజి, తో పాటు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా 11వ ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం జూన్ 18 సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నందు బుధవారం 11వ ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగ దినోత్సవం లో భాగంగా దీపాలు వెలిగించి యోగ దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మద్వ కారిడార్ నందు ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీ మఠం పీఠాధిపతులు మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మన శరీరానికి, ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుందని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు తెలిపారు. మరియు నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి ప్రపంచ యోగ దినోత్సవాన్ని గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ చేయడం వలన ఆరోగ్యం తో ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ శ్రీనివాస్ రావు, ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్, మంత్రాలయం యంఆర్వో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు









# మూణ్నాళ్ల ముచ్చటగా సెంట్రల్ లైటింగ్

**లక్షలు వెచ్చించి సెంట్రల్ లైటింగ్ కు బ్యూటిఫికేషన్ లైటింగ్ ఏర్పాటు ...మూడు నెలలకే మసకబారిన వైనం**

**కొన్ని నెలలుగా వెలగని సెంట్రల్ లైటింగ్...ప్రమాదాల భారిన పడుతున్న వాహనదారులు...పట్టించుకోని సంబంధించిన అధికారులు**

**మణుగూరు జూన్ 18 సూర్య న్యూస్:** పట్టణానికి సొగసు తెచ్చిన సెంట్రల్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని బొగ్గు లారీ యూనియన్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు సమితి సింగారం రోడ్డు వైపు ఆర్టీసీ డిపో వరకు కోట్లాది రూపాయలతో డివైడర్లను, బ్యూటిఫికేషన్ చేసి మొక్కలు నాటడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేశారు. కొత్తలో సెంట్రల్ లైటింగ్ కు మరింత శోభను తీసుకువచ్చేలా మున్సిపల్ అధికారులు లక్షలాది రూపాయలు వెచ్చించి బ్యూటిఫికేషన్ లైటింగ్ ను ఏర్పాటుచేశారు. అయితే అవి ఏర్పాటు చేసిన రెండు నెలలకే మరమ్మతులకు గురై మసక భారీ ఉన్నాయి. పలుచోట్ల సెంట్రల్ లైటింగ్ కు ఏర్పాటు చేసిన ఈ లైట్లు వెలగకపోవటంతో అంద విహీనంగా కనిపిస్తుంది. అదేవిధంగా సెంట్రల్ లైటింగ్ సైతం మరమ్మతులకు గురై వెలగక పోవడంతో మణుగూరు ప్రాంతమంతా అంధకారంగా మారింది. మరమ్మతులకు గురైన వాటికి పనులు చేపట్టకపోవడంతో అధికారుల తీరు పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి సెంట్రల్ లైటింగ్ కు బ్యూటిఫికేషన్ లైటింగ్ ఏర్పాటు చేయడం అవి కాస్త మూణ్నాళ్ల ముచ్చటగా మారడంతో లక్షలాది రూపాయలు బుగ్గిలో పోసిన నీరులాగా మారిపోయింది. బ్యూటిఫికేషన్ లైటింగ్, మొక్కల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే బదులు ఆ లక్షలాది రూపాయలను మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు వినియోగించి ఉన్న బాగుండేదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.







**అంధకారంలో మున్సిపాలిటీ:-** స్థానిక ఎమ్మెల్యే నివాసం ఉండే ప్రాంతంలో వెలుగులతో ఉండాల్సింది పోయి చీకటి పడితే పట్టణమంతా అంధకారం ఆలముకొంటుంది. సెంట్రల్ లైటింగ్ వెలగక పోవడంతో ప్రధాన రహదారి పై ఇసుక, బొగ్గు లారీలు నిత్యం రద్దీగా తిరుగుతుండడంతో ప్రమాదాలు, ఆకతాయిల భయం పట్టణ ప్రజలను వెంటాడుతోంది. సెంట్రల్, బ్యూటిఫికేషన్ లైటింగ్ మరమ్మతులకు గురైన రహదారులు అంధకారమయంగా మారిన అధికారులు పట్టించుకోవడం లేదు. త్వరితగతిన పునరిద్ధరించాల్సింది పోయి మీనమేషాలు లెక్కిస్తున్నారు. చీకటి పడితే వాహనదారులు, పాదచారులు రొడ్డెక్కాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. సింగరేణి, బిటిపిఎస్ పరిశ్రమలకు నైట్ షిఫ్ట్ లకు కార్మికులు డ్యూటీలకు వెళ్లాలంటే పశువులు యథేచ్ఛగా రోడ్లపై సంచరిస్తుండడంతో ఎక్కడ ప్రమాదాల బారిన పడతామోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి సెంట్రల్, బ్యూటిఫికేషన్ లైటింగ్ మరమ్మతులు చేసి పునరిద్ధరించాలని పట్టణ ప్రజలు, వాహనదారులు, పాదచారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు:-** మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావును వివరణ కోరగా సెంట్రల్, బ్యూటిఫికేషన్ లైటింగ్ పునరుద్ధరణ ప్రాసెస్ లో ఉందని వారంలో మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు.

సూర్య

గురువారం 19 జూన్, 2025

# భారతీయ సంస్కృతిలో యోగ అంతర్భాగం

**టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం జూన్ 18 సూర్య న్యూస్ :** మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం రాబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా






యోగాంధ్రను మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ శ్రీ సుబ్బదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో జరిపిన సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , డీపీవో మరియు శ్రీ పరిమళ విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు మరియు స్కూల్ యాజమాన్యం పెద్ద ఎత్తున పాల్గొని యోగ పర్యవేక్షుల పరిధిలో యోగ ఆసనాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగ అంతర్భాగమని, మనసులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగ అత్యుత్తమ మార్గం.ఆధునిక జీవనశైలి వలన ప్రజలు అనేక మానసిక,శారీరక ఇబ్బందులకు గురవుతున్నారని, నిత్యం యోగ సాధన చేయడం ద్వారా ఇబ్బందులు లేని జీవితాన్ని పొందవచ్చని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ శ్రీనివాస్ రావు, మంత్రాలయం యంఆర్వో రమాదేవి, సిఐ రామాంజులు, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి
# చంద్రబాబు నాయుడు

**టిడిపి సీనియర్ నాయకుడు ఏరూరు చంద్ర**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 18 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం పనిచేసే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చిప్పగిరి మండలం టిడిపి



సీనియర్ నాయకుడు ఏరూరు మిరపకాయల చంద్ర పేర్కొన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు వేసి ప్రజలకు అభివృద్ధి ఏమిటో చూపించిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశలో అధికారులతో చర్చించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దంక మోగడం కాయమని ఆయన జోస్యం చెప్పారు. టిడిపి నాయకుడు జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, కర్నూలు ఎన్నికల పరిశీలకులు (అబ్జర్వర్) సహకారం తో టిడిపి పార్టీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యకర్తలు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దండని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసి, దళారుల మాటలు నమ్మి ఇచ్చి మోసపోవద్దు అన్నారు. డబ్బులు తీసుకొని కార్యకర్తలను మోసం చేస్తున్న వారిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరాల పై ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**వేంపల్లె సీఐ టి. నరసింహులు**

**వేంపల్లె జూన్ 18సూర్య న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేంపల్లె సీఐ టి. నరసింహులు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో




ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరగడంతో వాట్సాప్, టెలిగ్రామ్ తదితర గ్రూపులకు తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు మరియు గ్రూపుల నుండి పియమ్ కిసాన్ యోజన, ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ , ఎస్బిఐ ఈకేవైసి తదితర కోడ్ లను సైబర్ నేరగాళ్లు వాట్సప్ లకు పంపుతున్నారని అన్నారు . యూజర్లు తెలియకుండా ఫైల్స్ ను క్లిక్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్ వర్డ్ , కాంటాక్ట్స్ , గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలో పడతాయన్నారు. సైబర్ నేరగాళ్లు ఒకే ఒక్క క్లిక్ తో ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా యూజర్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర ఏపీకె ఫైల్స్ ను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. యూజర్లు అధికారిక బ్యాంకింగ్ యాప్ లతో మాత్రమే లావాదేవీలు జరపాలన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, అపరచితుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండ అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలన్నారు.

## విజ్ఞాన సౌరభాలకు రాజమహేంద్రి వేదిక కావాలి : ఎమ్మెల్యే గోరంట్ల

**తాత అంటూ ఆత్మీయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్**

**రాజమహేంద్రవరం జూన్ 18సూర్య న్యూస్:** తెలుగు సాంప్రదాయ కళలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన రాజమహేంద్రవరం నగరాన్ని విజ్ఞాన కీర్తి ప్రతీకగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే గోరంట్ల





బుచ్చయ్య చౌదరి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురి మధ్య సుమారు గంటపాటు వివిధ అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ.. దివంగత నేత ఎన్టీఆర్ మానస పుత్రికగా పేరుగాంచిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తేచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, ఆధునిక పాఠశాలలు అవసరమని, ఇందుకోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.అలాగే, రాజమహేంద్రవరం సిటీ, గ్రామీణ ప్రాంతాల్లోని కీలక కూడళ్ల వద్ద డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ధవళేశ్వరం సాయిబాబా గుడి వద్ద రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పంప్ హౌస్ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గత ఎన్నికల కాలంలో యువగలం పాదయాత్ర దృశ్యాల సమాహారాన్ని ఎమ్మెల్యే గోరంట్లకు మంత్రి లోకేష్ అందించారు. తమ మధ్య చోటు చేసుకున్న ఆత్మీయ సంభాషణలో "తాత" అంటూ లోకేష్ పిలవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యా ప్రమాణాల పెంపుకోసం నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటుతోపాటు, యువతకు భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య**

**మహానంది జూన్ 18 సూర్య న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజుల పల్లె గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాలలోని విద్యార్థులందరికీ జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో నోట్ బుక్స్,స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేశారు. అదేవిధంగా జనసేన, టీడీపీ నాయకులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని, మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తూ, నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జనసేన నాయకుడు నల్లపోతుల మల్లికార్జున మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీ యూపీ స్కూల్ నందు 1వ తరగతి నుంచి 5 వ తరగతి, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కుడా విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం







జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగు తుందన్నారు. జనసేన మండల అధ్యక్షుడు రామయ్య మాట్లాడుతూ..రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని,అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహాదానమని, రక్తదానం మరొకరికి ప్రాణ దానమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విజయ్,బాసం రాముడు గౌడ్, ఉల్లి మధు, మిద్దె శివ, పాశం శ్రీనివాసులు,కిరణ్, కొండమామల చక్రపాణి,అశోక్ కుమార్, శ్రీరాములు, శాలు భాష, మహేశ్, ప్రసాద్, కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పట్టణ...
# కమిటీ సభ్యులుగా 24 మంది

**ఆదోని(రూరల్) జూన్ 18సూర్య న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంకేంద్ర పార్టీ ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు



24 మంది వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ కమిటీ అధికారికంగా అనౌన్స్మెంట్ చేయడం జరిగింది. పార్టీ పట్టణ అధ్యక్షుడు బి దేవా ఉపాధ్యక్షులు ఈడిగ చంద్రశేఖర్, ఉప్పర నారాయణ, జనరల్ సెక్రటరీగా తాయన్న, గంగాధర్, గాజుల నాగరాజ్, ఎల్లప్ప తో పాటు మొత్తం 24 మందిని అనౌన్స్మెంట్ చేయడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గారు ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ గారు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను తిప్పి కొట్టి ప్రజలకు ఏదైతే సూపర్ సిక్స్ పథకాలు అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినటువంటి చంద్రబాబును హామీలు నెరవేర్చే విధంగా ప్రజల పక్షాన నిలబడి ఒత్తిడి తెస్తామని అబద్ధపు హామీలను నెరవేర్చి విధంగా పోరాటాలు చేస్తామని ఈరోజు చూస్తున్నాం రాష్ట్రంలో రాక్షసి పాలన హత్యలు అత్యాచారాలతో పాటు అనేక అరాచకాలకు పాల్పడుతున్న ఈ ఈ కూటమి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా పోరాటాలు చేస్తామని అన్నారు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు లీడర్లకు ఏ రకమైన అన్యాయం జరిగిన మేమందరముందుండి వాళ్లకు రక్షణగా నిలబడి న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల ప్రెసిడెంట్ గుర్నాథ్ రెడ్డి, మండల యూత్ సోమలింగ ఇబ్రహీం, ఎరుకల ఈరన్న, రమేష్, తిమ్మప్ప, రమేష్, రామంజి, ఈరన్న, శీన తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టు నేతలు హతం

**ఎన్కౌంటర్ లో మృతుల్లో AOB స్పెషల్ జోన్ కార్యదర్శి ఉదయం మహిళా కమాండర్ భారతి**

**తూర్పుగోదావరి/రంపచోడవరం జూన్ 18 సూర్య న్యూస్:** దేవీపట్నం మండల పరిధిలోని కొండమొగలులో మావోయిస్టులకు, గ్రేహౌండ్స్ పోలీసులకు మధ్య మంగళవారం ఉదయం తీవ్ర



ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.ఈ ఘటనలో AOB స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి ఉదయం (ప్రముఖ మావోయిస్టు నేత)మహిళా నాయకురాలు భారతి అలియాస్ అరుణ, మరో వ్యక్తి ఎస్.ఎం.వి మృతిచెందినట్టు సమాచారం.అధికారికంగా వచ్చిన వివరాల ప్రకారంగ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల కదలికలపై అనుసంధాన సమాచారంతో అడవిలో సోదాలు నిర్వహించాయి.ఈ క్రమంలో నక్సలైట్‌లు కాల్పులకు దిగగా, పోలీసులు ప్రత్యుత్తరంగా కాల్పులు జరిపారు.ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు నేతలు హతమయ్యారు. సంఘటనా స్థలంలో మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు ముగ్గురిని గుర్తించారు. వారితో పాటు మూడు ఏకే-47 తుపాకులు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై అధికారులు పూర్తి సమాచారం సేకరిస్తున్నారు.ఎన్‌కౌంటర్ ప్రాంతం వద్ద గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టుల ప్రధాన నేతల మృతి నేపథ్యంలో %ఊూదీ% జోన్ లో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా...
# ప్రభుత్వ పాఠశాలలు

**మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య**

**మహానంది జూన్ 18 సూర్య న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజుల పల్లె గ్రామంలోని ఎంపీ






యూపీ పాఠశాలలోని విద్యార్థులందరికీ జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో నోట్ బుక్స్,స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..విద్యార్థులు చక్కగా చదువుకొని, మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తూ, నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జనసేన నాయకుడు నల్లపోతుల మల్లికార్జున మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీ యూపీ స్కూల్ నందు 1వ తరగతి నుంచి 5 వ తరగతి, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కుడా విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరిగిందన్నారు.పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. జనసేన మండల అధ్యక్షుడు రామయ్య మాట్లాడుతూ..రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని,అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహాదానమని, రక్తదానం మరొకరికి ప్రాణ దానమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విజయ్,బాసం రాముడు గౌడ్, ఉల్లి మధు, మిద్దె శివ, పాశం శ్రీనివాసులు,కిరణ్, కొండమామల చక్రపాణి,అశోక్ కుమార్, శ్రీరాములు, శాలు భాష, మహేశ్, ప్రసాద్, కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులను సమాజం ప్రోత్సహించాలి

**కూటమి పాలనలో విద్య వ్యవస్థలో విప్లవాత్మ మార్పులు...సోషల్ మీడియా జోలికి వెళ్లి భవిషత్ నాశనం చేసుకోవద్దు...విద్యార్థులకు శాసనసభ్యులు కాలవ హితవు**

**రాయదుర్గం జూన్ 18 సూర్య న్యూస్:** విద్యార్థి దశలోనే లక్ష్య సాధనతో పాటు సమాజం పట్ల బాధ్యత, విలువలు అలవర్చుకోవాలని విద్యార్థి లోకానికి శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హితోపదేశం చేశారు. ప్రతిభావంతులకు సమాజం ద్వారా తగిన ప్రోత్సాహం కూడా అవసరమని పేర్కొన్నారు. రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బుధవారం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.రాయదుర్గం ప్రాంత వెనుకబాటు తనంతో కొందరు మధ్యలోనే చదువులకు స్వస్తి చెపుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ప్రతిభావంతులు సమాజానికి ఉపయోగపడేలా వారి చదువులు కొనసాగించేలా తమవంతు సహకారం అందించాలన్నారు. అప్పుడే వారు అనుకొన్న లక్ష్యాలను చేరుకొని సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇస్తారన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో చెతోడు వాతొడుగా ఉండాలన్నారు. మంచి ప్రతిభ ఉన్నా ఇద్దరు అమ్మాయిలు చదువుకోవటానికీ ఇబ్బందిగా ఉందని తనను కలిశారన్నారు. తప్పకుండా వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని వారికి హామీ ఇచ్చానన్నారు. సమాజంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నా, విదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్ళాలన్నా విద్య చాలా అవసరమన్నారు. విద్య విలువ




తెలుసు కాబట్టే... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారన్నారు. సిబిఎస్సీ సిలబస్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించటానికి మార్గం సుగమమైందన్నారు. విద్య ప్రమాణాలు మెరుగుపరచటానికి విద్య విధానంలో మార్పులు తేస్తున్నారన్నారు. యేటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా చేశారాన్నారు. త్వరలోనే డిఎస్సి ద్వారా దాదాపు 16500 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయబోతున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతా నుండి వచ్చే ఇంటర్ విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. నేడు చాలా మంది కడుపు నిండుగా ఆరోగ్యకరమైన, రుచికరమైన భోజనంతో ఆకలి తీర్చుకోగలుగుతున్నారన్నారు. కళాశాల అభివృద్ధికి ఎప్పుడు తనవంతు సహకారం తప్పక ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులకు ఉపయోగించుకొని ప్రతిభావంతులై ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మీ చదువులకు అవసరమైన సమాచారం మినహా ఇతరత్రా విషయాల్లో సోషల్ మీడియా జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. అనవసర అంశాల్లో వివాదాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏకాగ్రతతో శ్రద్ధగా చదువుకొని ఈ ప్రాంతాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టి.హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, బండి భారతి తదితరులు పాల్గొన్నారు.